హైదరాబాద్ వార్త

కమర్షియల్ గ్యాస్ కొరత..

-హోటళ్లు, రెస్టారెంట్లకు సప్లై బంద్
-భారంగా మారిన నిర్వహణ
-నగరంలో వేల హోటళ్లపై ప్రభావం

హైదరాబాద్, మార్చి 10,ప్రభాతవార్త:
పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా చమురు, గ్యాస్ ఉత్పత్తి రవాణాకు ఆటంకం కలుగుతోంది. వంట గ్యాస్ సిలిండర్ ధరలు మరింత పెరిగే అవకాశాలున్నట్లు ప్రచారం సాగుతోంది. గల్ఫ్, అరబ్ దేశాల నుంచి దిగుమతి అయ్యే వస్తువుల కొరత ప్రారంభమైంది. వాణిజ్య గ్యాస్ సరఫరాకు ఆంక్షలు విధించడంలో గ్రేటర్‌లోని పలురంగాలపై దీని ప్రభావం చూపే అవకాశాలున్నాయి. ముఖ్యంగా హోటల్స్,పరిశ్రమలు వంటి వాణిజ్య వ్యవస్థలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ప్రధానంగా గ్యాస్ ఆధారిత బాయిలర్ల కంపెనీలలో ఉత్పత్తులు నిలిచిపోయే అవకాశాలున్నాయి. గ్యాస్ కంపెనీలు డొమెస్టిక్ సిలిండర్లకు ప్రాధాన్యం ఇస్తుండటంతో కమర్షియల్ సిలిండర్ల సరఫరా గణనీయంగా తగ్గింది. దీంతో హోటళ్లు, రెస్టారెంట్లు నిర్వహణ భారంగా మారింది. డిస్ట్రిబ్యూటర్ల నుంచి 19 కిలోల వాణిజ్య సిలిండర్ల సరఫరా దాదాపు ఆగిపోయింది. హాస్టళ్లకు, ఆస్పత్రులు లాంటి అత్యవసర విభాగాలకు ఎస్మా నుంచి మినహాయింపును ఇచ్చారు. గ్యాస్ సరఫరా విషయంలో కొన్ని విభాగాలకు పరిమితులు విధించారు. గృహ వినియోగదారులు గ్యాస్‌ను పొదుపుగా వాడుకోవాలని, అవకాశం ఉన్నంత వరకు ఇండక్షన్ స్టవ్ లాంటి వాటిని వాడుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

హోటళ్లలో పొయ్యి బంద్..

కమర్షియల్ సిలిండర్ల కొరత కారణంగా హోటళ్లలో పొయ్యి వెలగని పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే చెన్నై హోటల్స్ అసోసియేషన్ ఈ సంక్షోభంపై కేంద్రానికి మొరపెట్టుకుంది. బెంగళూరులో హోటల్స్ యాజమాన్యాలు హోటళ్లు, రెస్టారెంట్లు మూసేసి సమ్మెకు దిగి నిరసన వ్యక్తం చేస్తున్నాయి. ముంబైలోనూ 20 శాతం మేర హోటళ్లు మూతపడ్డాయి. తాజాగా ఈ గ్యాస్ కొరత వేడి హైదరాబాద్‌కు కూడా తాకింది. కేవలం హైదరాబాద్ నగరంలోనే సుమారు వేల హోటళ్లపై ఈ ప్రభావం పడుతుండటంతో హోటళ్ల యాజమాన్యాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. గిరాకీ ఉండే రంజాన్ మాసంలో గ్యాస్ సరఫరా లేకుంటే నిర్వహణ కష్టమని నిర్వహకులు భావిస్తున్నారు. బెంగళూరు తరహాలోనే తెలంగాణలో కూడా హోటళ్లు, రెస్టారెంట్లు మూసివేసి సమ్మెకు వెళ్లాలా? లేక ప్రభుత్వంతో చర్చలు జరపాలా? అనే అంశంపై తీవ్రంగా సమాలోచనలు చేస్తున్నాయి. గ్యాస్ సంక్షోభం త్వరగా సమసిపోకుంటే రాష్ట్రంలో పర్యాటక, సేవా రంగం తీవ్రంగా దెబ్బతినే అవకాశం ఉందని అంటున్నారు.

ప్రత్యామ్నాయం చూపించాలి
: హోటల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకట్‌రెడ్డి

కమర్షియల్ గ్యాస్ కొరత నేపథ్యంలో హోటల్స్‌ను బంద్ చేసే యోచనలో ఉన్నట్లు తెలంగాణ హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటరెడ్డి తెలిపారు. హోటళ్లలో వంట చేయడానికి సరిపడా గ్యాస్ లేకపోవడంతో తీవ్ర సమస్య ఎదురవుతోందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించి ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించి సాయం చేయాలని కోరారు. ప్రభుత్వాలు ప్రత్యామ్నాయాలను చూపించకుంటే హోటల్స్‌ని తప్పనిసరిగా మూసేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఇప్పటికే ముంబై, బెంగళూరు వంటి నగరాలలో హోటల్స్ బంద్ నిర్వహిస్తున్నట్లు గుర్తుచేశారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను కబళిస్తున్న చెత్త

- తరచు అగ్నిప్రమాదాలు..
- కష్టంగా మారిన మరమ్మతులు

చాంద్రాయణగుట్ట, మార్చి10, ప్రభాతవార్త : మండుతున్న ఎండాకాలంలో పాతబస్తీలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు చెత్తకుండీలు ఆజ్యం పోస్తున్నాయి. టీజీఎస్‌పీడీసీఎల్ ఫలక్‌నుమా సబ్ డివిజన్ పరిధిలోని పలు సెక్షన్లలో గల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, రింగ్ మెయిన్ యూనిట్లు (ఆర్ఎంయు)లను చెత్త కబలిస్తోంది. సమీప బస్తీల ప్రజలు, దారి వెంట వెళ్ళేవారు తమ ఇళ్లు, వ్యాపార సముదాయాలలోని చెత్తను ట్రాన్స్‌ఫార్మర్లు, ఆర్ఎంయుల వద్ద పారవేస్తున్నారు. దీంతో ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద చెత్త పేరుకుపోయి ప్రమాదకరంగా మారుతుంది. అసలే ఎండాకాలం, ఆపై అగ్గిరాజుకునే అవకాశం ఉండటంతో టీజీఎస్‌పీడీసీఎల్ అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద చెత్తవేయవద్దని స్థానిక సమాజిక మాధ్యమాలలో ప్రచారం చేస్తున్నా ఎవరూ పట్టించుకోవటం లేదు. తమ వెనుకటి గుణాన్ని మానుకోవటం లేదు. పైగా ప్రస్తుత ఎండాకాలంలో అగ్నిప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. తద్వారా ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద పేరుకుపోయిన చెత్తకు మంటలంటుకొని విలువైన కేబుళ్లు, ఫ్యూజ్ బాక్సులు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయే ప్రమాదం ఉంది. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుంది. తాజాగా ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి. జనవరి 26న చాంద్రాయణగుట్ట చౌరస్తా తాళ్లకుంట ప్రాంతంలోని ఒక విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కేబుళ్లకు మంటలంటు

ఉప్పుగూడ జెండా సమీపంలో కాలిపోతున్న ట్రాన్స్‌ఫార్మర్. ఇన్‌సెట్లో బాగు చేస్తున్న టీజీఎస్‌పీడీసీఎల్ సిబ్బంది.

కొని కాలిపోయి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. ఫలక్‌నుమా సెక్షన్ అధికారులు స్పందించి తాత్కాలికంగా మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి సరఫరాను పునరుద్ధరించారు. దీనికి కారణం ట్రాన్స్‌ఫార్మర్ వద్ద పోగైన చెత్తకు నిప్పంటుకోవటమేనని తెలిసింది. అదే విధంగా ఆదివారం రాత్రి ఉప్పుగూడ జెండా సమీపంలోని జంట విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల కేబుళ్లకు మంటలంటుకున్నాయి. ఛత్రినాక, ఫలక్‌నుమా సెక్షన్ ఎఇలు దస్తగిరి, శివకుమార్లు స్పందించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఫైర్ ఇంజన్ సహాయంతో మంటలు అదుపు చేశారు. అయితే ట్రాన్స్‌ఫార్మ కేబుళ్లు, డిస్ట్రిబ్యూషన్ ఫీజు బాక్సులు మంటలకు కాలిపోయి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. అయితే ఇక్కడి జంట ట్రాన్స్‌ఫార్మర్లలో ఒకటి ఛత్రినాకకు, మరొకటి ఫలక్‌నుమా సెక్షన్ పరిధిలోకి వస్తాయి. సంబంధిత అధికారులు స్పందించి అతికష్టం మీద కొత్త కేబుళ్లను ఏర్పాటు చేశారు. సరఫరాను పునరుద్ధరించారు. పేరుకుపోయిన చెత్త, దుర్గంద వాసనలతో టీజీఎస్‌పీడీసీఎల్ సిబ్బంది పని చేయలేని పరిస్థితి ఏర్పడింది. ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద కనీసం నిలబడలేని విధంగా చెత్త నిండుకుంది. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జీహెచ్ఎంసి అధికారులు స్పందించి చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాల్సి ఉంది. లేదంటే అక్కడ చెత్తకుండీలను ఏర్పాటు చేసి ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వాహణకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఈ సమస్య గత కొంత కాలంగా దాదాపు అన్ని ట్రాన్స్‌ఫార్మర్లను, ఆర్ఎంయులను పీడిస్తుంది. జీహెచ్ఎంసి, టీజీఎస్‌పీడీసీఎల్ ఉన్నతాధికారుల సంయుక్తంగా చెత్తకు పరిష్కారం చూపాల్సి అవసరాన్ని గుర్తించాలని స్థానిక ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

ఐడిహెచ్‌లో పిల్లల పార్కులను అభివృద్ధి చేయండి

-అధికారులకు జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్‌వి కర్ణన్ ఆదేశం

హైదరాబాద్,మార్చి10, ప్రభాతవార్త:
ఐడిహెచ్ డబుల్ బెడ్‌రూం ఇండ్ల కాలనీలో పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు పార్కులను అభివృద్ధి చేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా మంగళవారం సనత్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గం బన్సీలాల్‌పేట్ డివిజన్ పరిధిలోని ఐడిహెచ్ డబుల్ బెడ్‌రూం కాలనీ, అంబేద్కర్‌నగర్ కాలనీలను జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, హౌసింగ్ ఎండీ గౌతమ్ ఆయనతో కలిసి పరిశీలించారు. పాత వాంబే పథకంలో నిర్మించిన నాలుగు బ్లాకుల ఇళ్లను కమిషనర్ కలెక్టర్, హౌసింగ్ ఎండి తో కలిసి పరిశీలించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం గురించి టీచర్‌ను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో పిల్లల సంఖ్య ఎక్కువగా పెంచాలని, కేంద్రం తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పాత వస్తువులను తొలగించాలని అలాగే పిల్లలకు సమయానికి నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. అదేవిధంగాగాంధీ పట్టణ ఆరోగ్య కేంద్రంలో పరిశీలన చేసి రోజువారీ బయోమెడికల్ వ్యర్థాలను వేరుగా చేపట్టాలని, పాత సామగ్రిని సత్వరమే తొలగించి ఆసుపత్రి తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మెడికల్ అధికారికి సూచించారు. కాలనీలో ఉన్న రెండు ఖాళీ

అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ ఆర్.వి.కర్ణన్, కలెక్టర్ హరిచందన దాసరి తదితరులు

స్థలాల్లో పిల్లల పార్కులను అభివృద్ధి చేయాలని సికింద్రాబాద్ జోనల్ అధికారులను ఆదేశించారు. అలాగే మారేడుపల్లి అంబేద్కర్ కాలనీలో పేదల ఇళ్లను పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీ ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ఈకార్యక్రమంలో జిహెచ్ఎంసి సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ మంగతాయారు, కవాడిగూడ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆర్. పుష్పలత, సికింద్రాబాద్ ఆర్డీవో సాయిరాం, తహసీల్దార్ పాండు నాయక్ తదితర అధికారులు పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రంగా లేకుంటే యజమానులకు జరిమానా

-ఇండ్లు, వాణిజ్య దుకాణాల్లో డస్ట్‌బిన్‌లు తప్పనిసరి
-సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన

హైదరాబాద్, మార్చి 10,ప్రభాతవార్త:
తమ ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచని గృహ యజమానులపై ఇకపై జరిమానాలు విధించే చర్యలు ప్రారంభించనున్నట్లు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి.సృజన తెలిపారు. ఇళ్ల చుట్టూ చెత్త వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈమేరకు మంగళవారం కూకట్‌పల్లి జోన్‌లోని ఆల్విన్ కాలనీ హైదర్‌నగర్ డివిజన్‌లోని బ్రిందావన్ కాలనీలో ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా డోర్ టు డోర్ చెత్త సేకరణను పరిశీలించి, శానిటేషన్ కార్యకలాపాలను సమీక్షించారు. అలాగే చెత్తఆటో డ్రైవర్‌తో మాట్లాడి అతనికి కేటాయించిన ఇళ్ల సంఖ్య గురించి విచారించారు. అలాగే ఇళ్ల వివరాలు రిజిస్టర్‌లో సక్రమంగా నిర్వహించాలని శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్ (ఎస్ఎఫ్ఏ)లకు సూచించారు. అలాగే ఒక వాణిజ్య దుకాణాన్ని తనిఖీ చేసి, అక్కడ ఉన్న డస్ట్‌బిన్ ,ఉత్పత్తి అయ్యే చెత్త పరిమాణాన్ని పరిశీలించారు. సరైన శానిటేషన్ నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు ఎస్ఎఫ్ఏను హెచ్చరించారు. కాలనీలో స్క్రాప్ వాహనాలను పూర్తిగా గుర్తించలేదని గమనించిన కమిషనర్ వెంటనే అన్ని స్క్రాప్ వాహనాలను గుర్తించి వాటిపై తొలగింపు నోటీసులు అతికించాలని ఆదేశించారు. అన్ని వాణిజ్య దుకాణాల్లో తక్షణ తనిఖీలు నిర్వహించి, డస్ట్‌బిన్లు లేకపోతే జరిమానాలు విధించాలని సూచించారు.వెర్టెక్స్ అపార్ట్‌మెంట్స్ వద్ద ఆటో డ్రైవర్లు రోడ్లపై వాహనాలు పార్క్ చేస్తున్నారని గుర్తించి, అవి స్వీపింగ్ కార్యకలాపాలకు అడ్డంకిగా మారుతున్నాయని తెలిపి వాటిని వెంటనే తొలగించాలని సూచించారు.

కూకట్‌పల్లి జోన్‌లో పర్యటిస్తున్న కమిషనర్ జి.సృజన

అదేవిధంగా రోడ్లపై కేబుల్ వైర్లు గుంపులుగా వేలాడుతున్నందున అన్ని కేబుల్ ఆపరేటర్లను పిలిపించి సమస్యను పరిష్కరించాలని డిప్యూటీ కమిషనర్లకు ఆదేశించారు.

టౌన్‌ప్లానింగ్ అధికారులతో సమీక్ష..

కమిషనర్ సృజన మంగళవారం సిఎంసి ప్రధాన కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భవన అనుమతులు, అనధికార నిర్మాణాలపై చర్యలు, కోర్టు కేసులు, జంక్షన్ అభివృద్ధి పనులు, ఆక్రమణల తొలగింపు, రోడ్ల విస్తరణ పనులు, ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు, ప్రజల ఫిర్యాదుల పరిష్కారం వంటి ముఖ్య అంశాలు చర్చించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయడం, ఫీల్డ్ స్థాయిలో పర్యవేక్షణను బలోపేతం చేయడంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని చెప్పారు.

రోడ్లు, చెరువుల్లో చెత్తవేస్తే జరిమానాలు

-ఎంఎంసి కమిషనర్ వినయ్ క్రిష్ణారెడ్డి

హైదరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త
రోడ్లపై, చెరువుల్లో చెత్తవేస్తే జరిమానాలు విధించాలని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసి) కమిషనర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ఐదవ రోజు మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి.వినయ్ క్రిష్ణారెడ్డి ఆనంద్‌బాగ్ సర్కిల్‌లో క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా పట్టణ పారిశుద్య నిర్వహణపై సమీక్ష నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు. పారిశుద్య పరిస్థితులను పరిశీలిస్తూ, ప్రతి ఇంటి నుంచి చెత్తను ఆటోల ద్వారా డోర్ టు డోర్ సేకరణ విధానం కచ్చితంగా అమలు చేయాలని శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్లకు ఆదేశాలు జారీ చేశారు. నగరంలో ఎక్కడా చెత్త పేరుకుపోకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టి పారిశుధ్య సేవలను మరింత బలోపేతం చేయాలని సూచించారు.నగర పరిధిలోని 44 ప్రభుత్వ కార్యాలయాలు, బస్తీ దవాఖానాలు,ఇతర ప్రభుత్వ ప్రాంగణాలలో ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు.వివిధ ప్రాంతాల నుంచి సేకరించిన 35,257 కిలోల ఘన వ్యర్థాలను డంపింగ్ యార్డులకు తరలించారు. ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధికా గుప్తాతో కలిసి ఎంఎంసి కమిషనర్ కాప్రా చెరువు పరిసర ప్రాంతాలను సందర్శించి పారిశుద్య మరియు శుభ్రత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు పరిసరాల్లో పరిశుభ్రత, చెత్త సేకరణ విధానం, గడ్డి మొక్కలు తీయడానికి ఉపయోగిస్తున్న పరికరాలు,నిర్వహణ చర్యలు పారిశుధ్య సిబ్బందితో మాట్లాడి వారి పనితీరును తెలుసుకొని, చెరువు పరిసరాల్లో ఎక్కడా చెత్త వేయకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండేలా సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు. చెరువు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచ డానికి క్రమం తప్పకుండా శుభ్రపరిచే కార్యక్రమాలు కొనసాగించాలని ఆదేశం చారు. అలాగే పారిశుద్ధ్య కార్యకలాపాల అమలు విధానాన్ని ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు, పని ప్రక్రియపై మెరుగైన అవగాహన పొందేందుకు కమిషనర్ స్వయంగా పారిశుధ్య సిబ్బందితో కలిసి కాప్రా చెరువు పరిసర ప్రాంతాల్లో శుభ్రపరిచే కార్యక్రమంలో పాల్గొన్నారు.



చెరువు పరిసరాలను శుభ్రపరిచే పనుల్లో స్వయంగా పాల్గొన్న ఎంఎంసి కమిషనర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, చిత్రంలో జోనల్ కమిషనర్ రాధికా గుప్తా తదితరులు

కాప్రా చెరువు సమీపంలో నివసిస్తున్న కాలనీ అసోసియేషన్ సభ్యులు కమిషనర్‌ను కలిసి కొన్ని సమస్యలను తెలియజేశారు. గుర్తు తెలియని వ్యక్తులు చెరువు సమీపంలో చెత్త,నిర్మాణ వ్యర్థాలను అక్రమంగా వేస్తున్నారని వారు వివరించారు. దీనిపై స్పందించిన కమిషనర్ సంబంధిత అధికారులకు వెం టనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్లపై చెరువు పరిసరాల్లో చెత్త వే స్తున్న వారిని గుర్తించి జరిమానాలు విధించాలని పారిశుద్ధ్య ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలకు స్పష్టం చేశారు. నగర పరిశుభ్రతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతని, నివాసితులు చెత్తను తప్పనిసరిగా ఆటోలకే అందజేయాలని కమిషనర్ సూచించారు.

నిమ్స్ ఆసుపత్రిని సందర్శించిన రాష్ట్ర ఎస్సి, ఎస్టి కమిషన్

జూబ్లీహిల్స్, మార్చి 10, ప్రభాతవార్తః
నిమ్స్ ఆసుపత్రిని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య మంగళవారం సందర్శించారు. ఆసుపత్రిలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల రిజర్వేషన్ అమలు, బ్యాక్‌లాగ్ ఖాళీలు తదితర అంశాలపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిమ్స్ డైరెక్టర్ ప్రొ. నగరి బీరప్ప ఇటీవల జరిగిన వైద్యులు, ఇతర సిబ్బంది నియామకాలు, పదోన్నతుల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేసిన విధానాన్ని ఆధారాలతో క్లుప్తంగా వివరిం చారు. ఈ వివరాలపై రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సంతృ ప్తి వ్యక్తం చేస్తూ ఇంకా పెండింగ్‌లో ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను త్వరితగతిన భర్తీ చేయాలని సూచించారు. డైరెక్టర్ తీసుకుంటున్న చర్యలను ఆయన అభినందిం చారు. ఈ సమీక్ష సమావేశంలో కమిషన్ సభ్యులు చరణ్ రాజ్, కుశ్రం నీలాదేవి, రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీ నారాయణ, జిల్లా శంకర్, రేణుకుంట్ల ప్రవీణ్, నిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా. నిమ్మ సత్యనారాయణ, డీన్ ప్రొ.లిజా రాజశేఖర్, అదనపు మెడికల్ సూపరిం టెండెంట్ డా. లక్ష్మీ భాస్కర్, ఆర్ఎంఓ, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షులు కేజియా, ప్రధాన కార్యదర్శి సేవాలాల్, కోశాధికారి బిడుగు శేఖర్, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ నిర్మల, రమణమ్మ, అసోసియేషన్ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్యను సన్మానిస్తున్న నిమ్స్ డైరెక్టర్ నగరి బీరప్ప తదితరులు

ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ రూ.50 లక్షలు మోసం

నిందితుల్లో ఒకరి అరెస్ట్ ...137 మంది బాధితులు

కొంపల్లి, మార్చి 10, ప్రభాతవార్త : ఆకర్షణీయమైన ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ముగ్గురు వ్యక్తులు గ్యాంగ్ 50 లక్షల రూపాయలు డబ్బును నిరుద్యోగుల నుండి వసూలు చేసి బురిడీ కొట్టించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న బాచుపల్లి పోలీసులు ముగ్గురు నిందితుల్లో ఒకరిని మంగళవారం అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. బాచుపల్లి డిటెక్టివ్ ఇన్స్పెక్టర్, కేసు దర్యాప్తు అధికారి ఎన్ సురేష్ కథనం ప్రకారం మల్టీనేషన్ పరిశ్రమలలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ జక్కుల అజయ్, కొండాజి శ్రావణి, సాదుల సద్గుణ అను ముగ్గురు వ్యక్తులు ఒక ముఠాగా ఏర్పడి నిరుద్యోగుల నుండి మంచి వేతనంతో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ప్రచారం కొనసాగించారు. దీనిని నమ్మిన నిజాంపేట్ నివాసి కాసుల జగదీష్ ఫిబ్రవరి 14న బాచుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ కేసు విషయమై పోలీసులు తమ దర్యాప్తును వేగవంతం చేశారు. మొత్తం బాధితులు 137 మంది ఉన్నారని పోలీసులు తెలిపారు. ఫిర్యాదుదారుడు కాసుల జగదీష్ ఈ ముఠా మాటల్ని నమ్మి పదవిని బట్టి ఒక్కొక్కరి నుండి 20వేల నుండి 90 వేల వరకు ప్లేస్మెంట్ చార్జీల రూపంగా వసూలు చేసి నిందితుల ఖాతాకు జమ చేశాడు. ఫిర్యాదుదారుడు తన ఖాతా నుండి, అతని సహచరుల ఖాతా నుండి మొత్తం 47 లక్షల 20వేల రూపాయలను నిందితులకు బదిలీ చేశాడు. మొత్తం ఈ కేసులో 137 మంది నిరుద్యోగులు మోసపోయారు. బాధితులకు హక్సిన్స్ అనే కంపెనీ నుండి నకిలీ ఆఫర్ లెటర్ లను కూడా అందించాడు. ఉద్యోగాలు రాకపోవడంతో బాధితులు తమ డబ్బును తిరిగి డిమాండ్ చేసినప్పుడు నిందితులు ఫిర్యాదుకు స్పందించడం మానేశారు. దీంతో మోసపోయినట్లు గ్రహించిన బాధితులు బాచుపల్లి పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు నిందితుల ఇద్దరు బ్యాంకు ఖాతా స్టేట్మెంట్లను, ఆర్థికపరమైన లావాదేవీలను నిర్ధారించుకొని ముగ్గురు నిందితులపై కేసును నమోదు చేశారు. జగిత్యాల జిల్లాలోని కోరుట్ల గ్రామానికి ఈ నెల 9న పోలీసుల బృందాన్ని పంపి ప్రధాన నిందితుడు జక్కుల అజయ్‌ను పట్టుకున్నారు. విచారణలో అజయ్ తన నేరాన్ని అంగీకరించారు. కొండాజి శ్రావణితో కలిసి కుట్ర పన్నినట్లు అతడు వెల్లడించాడు. శ్రావణి గతంలో ఒక పరిశ్రమలో హెచ్ఆర్ డిపార్ట్మెంట్‌లో పనిచేసేది. నిరుద్యోగులను మోసం చేసే సందర్భంలో తాను హెచ్ఆర్ నంటూ బిల్డప్పులు ఇచ్చేది. ఆమెనే నిరుద్యోగుల నుండి డబ్బులు వసూళ్లకు ప్రతిపాదన చేసినట్లు ఏ వన్ నిందితుడు జక్కుల అజయ్ పోలీసులకు తెలిపాడు. ప్రధాన నిందితుడు జక్కుల అజయ్‌ను పోలీసులు అరెస్టు చేసి మంగళవారం రిమాండ్‌కు తరలించారు. నిందితుల్లో ఏ 2 కొండాజీ శ్రావణి, ఏ 3 సాదుల సద్గున్ ఫరారిలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రెండవ భార్యను హత్య చేసేందుకు పన్నాగం..అరెస్టు

చార్మినార్,మార్చి 10 ప్రభాతవార్త : మల్కాజిగిరి,మారుతినగర్ ప్రాంతానికి చెందిన దామర అరుణ్ కుమార్ తన రెండవ భార్యపై ఉన్న అనుమానంతో హత్య చేయాలని పథకం వేశాడు.ఈ పథకంలో భాగంగా అరుణ్ కుమార్ గత సంవత్సరం నవంబరు నెలలో మల్కాజిగిరికి చెందిన మహ్మద్ అబ్బును సంప్రదించాడు.అబ్బా ద్వారా అరుణ్ కుమార్‌కు పాతబస్తీ యాకుత్‌పుర ప్రాంతానికి చెందిన ముజామిల్ అలీ ఖాన్ పరిచయమయ్యాడు.తుపాకి ఇస్తానని చెప్పి అరుణ్ కుమార్ వద్ద ముజామిల్ ఇరవై వేల రూపాయలు అడ్వాన్స్‌గా తీసుకున్నాడు.ముజామిల్ జనవరిలో తన బంధువు సలామత్‌తో కలిసి బిహార్‌లోని ముంగేర్‌కు వెళ్లి అక్కడ తాబిష్ అనే వ్యక్తి వద్ద 35వేల రూపాయలకు ఒక పిస్తల్,పది బుల్లెట్లు,రెండు మ్యాగజైన్లను ఖరీదు చేసి తిరిగి హైదరాబాద్ వచ్చాడు.తుపాకిని అరణ్ కుమార్‌కు ఇచ్చి అతని వద్ద నుంచి లక్షా పది వేల రూపాయలు ముజామిల్ తీసుకున్నాడు.అరుణ్‌కుమార్ తన పొలంలో తుపాకినీ పరిక్షించి చేశాడు.ఈ నెల 9వ తేదీన తన రెండవ భార్యను చంపేందుకుప్రణాళికలో భాగంగా నింధితులు అంబర్‌పేట్‌లోని అలీ కేఫ్ వద్ద సమావేశమయ్యారు.పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు.ఈ కేసులో బిహార్‌కు చెందిన తిబిష్,సలామత్ పరారీలో ఉన్నారు.

వేయి రూపాయల కోసం కత్తితో దాడి

- ఒకరి మృతి, యువతి పరిస్థితి విషమం

జూబ్లీహిల్స్, మార్చి 10, ప్రభాతవార్తః
వేయి రూపాయల డబ్బులు తిరిగి చెల్లించనందుకు ఒక యువకుడు కత్తితో దాడి చేసిన సంఘటన మధురానగర్ ఠాణా పరిధిలో చోటుచేసుకొంది. ఈ సంఘటనలో ఒకరు మృతిచెందగా మరో యువతి పరిస్థితి విషమంగా మారింది. వివరాల్లోకి వెళితే.. మధురానగర్ ఠాణా పరిధిలో పిల్లర్ నంబరు 1482 వద్ద వారాహి కన్సల్టెన్సీ ఉంది. కన్సల్టెన్సీకి ఉద్యోగం కోసం ఒక యువకుడు(22) రాగా అతని వద్ద రూ. 2500లు తీసుకొని వారాహి కన్సల్టెన్సీ నిర్వాహకుడు శశికిరణ్ రెడ్డి ఉద్యోగావకాశం కల్పించారు. రెండు రోజులు ఉద్యోగం చేసిన యువకుడు అక్కడ ఉద్యోగం మానేశాడు. కాగా మంగళవారం మధ్యాహ్నం 1 గంట సమయంలో కార్యాలయానికి వచ్చిన యువకుడు నేరుగా శశికిరణ్‌రెడ్డి గదిలోకి వెళ్లి తలుపు గడియ పెట్టాడు. అనంతరం తన రూ. 2500లు ఇవ్వాలని బెదిరించాడు. దీంతో శశికిరణ్‌రెడ్డి రూ. 1500లు అతనికి ఇచ్చాడు. మిగిలిన వేయి రూపాయల కోసం అతనితోపాటు తెచ్చుకున్న కత్తి తీసి శశికిరణ్‌రెడ్డి మెడపై పొడిచాడు. కార్యాలయంలో ఉన్న ఉద్యోగులు శబ్ధాలు విని తలుపులు తీయడానికి యత్నించగా గడియ తీసి బయటకు వచ్చిన యువకుడు తన చేతితో ఉన్న కత్తితో ఎదురుగా ఉన్న కార్యాలయంలో ట్రైనర్‌గా పనిచేసే లయపై కత్తితో దాడికి పాల్పడి అనంతరం అక్కడి నుంచి పరారయ్యాడు. శశికిరణ్‌రెడ్డిని ఉద్యోగులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతను మృతిచెందాడు. లయను ఆసుపత్రికి తరలించగా ఆమెకు చికిత్సను అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న అదనపు డీసీపీ శ్రీకాంత్, ఏసీపీ సామల వెంకటరెడ్డి, మధురానగర్ ఇన్‌స్పెక్టర్ ప్రభాకర్ తమ సిబ్బందితో కలిసి సంఘటనాస్థలాన్ని పరిశీలించారు. అదనపు డీసీపీ మాట్లాడుతూ నిందితుడిని పట్టుకొనేందుకు మూడు బృందాలను ఏర్పాటుచేశామని, సీసీ కెమెరాలు పరిశీలిస్తున్నామన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మలిదశ ఉద్యమంలో మిలియన్ మార్చ్ స్ఫూర్తి

అమరవీరులకు నివాళులర్పిస్తున్న రేషం మల్లేష్, సిరిగిరి శ్యామ్ తదితరులు

చిక్కడపల్లి మార్చి 10,ప్రభాతవార్త తెలంగాణ మలిదశ ఉద్యమంలో మైలురాయిగా నిలిచిన మిలియన్ మార్చ్ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం ముషీరాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఉద్యమకారులు ఘనంగా నివాళులర్పించారు. రాంనగర్ చౌరస్తాలోని అమరవీరుల స్థూపం వద్ద చేరుకున్న నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉద్యమ నేతలు మాట్లాడుతూ, నాడు నిర్బంధాలను ఛేదించుకుని ట్యాంక్ బండ్ పైకి మొదట చేరుకున్నది ముషీరాబాద్ ఉద్యమకారులేనని గర్వంగా గుర్తుచేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, అదే ఉద్యమ స్ఫూర్తిని భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఉద్యమకారులు రేషం మల్లేష్, అజయ్ ముదిరాజ్, నేత శ్రీనివాస్, సిరిగిరి శ్యామ్, కల్వ గోపి, పున్న సత్యనారాయణ, పాశం రవి, బిక్షపతి యాదవ్, బాలరాజు గౌడ్, నర్సింగ్, ఆర్ శ్రీనివాస్, వెంకటేష్, సహదేవ్, రాజు గౌడ్ మరియు ఇతర ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

గాంధీనగర్‌లో రూ. 1 కోటి అభివృద్ధి పనుల పరిశీలన

గాంధీనగర్ లో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న స్థానిక మాజీ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్

చిక్కడపల్లి మార్చి 10,ప్రభాతవార్త : గాంధీనగర్ డివిజన్ పరిధిలోని బాలాజీ ఇంద్రప్రస్థ చౌరస్తా నుండి మలయాళం చర్చి వరకు రూ. 1 కోటి కార్పొరేటర్ నిధులతో చేపట్టిన నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం మాజీ కార్పొరేటర్ ఎ. పావని వినయ్ కుమార్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, డివిజన్‌లోని అన్ని బస్తీలు, కాలనీల్లో రహదారులను మెరుగుపరిచేందుకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. కార్పొరేటర్ నిధులతో చేపట్టిన ఈ పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ. వినయ్ కుమార్, ఇంజినీరింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ మహేష్, బిజెపి డివిజన్ అధ్యక్షుడు వి. నవీన్ కుమార్, సీనియర్ నాయకులు శ్రీకాంత్, దామోదర్, బాలకృష్ణ, ముత్యాలు, వంజరి నవీన్, మహమూద్, ఆనంద్ రావు, సాయి కుమార్, శివ కృష్ణ,స్థానిక కాలనీ వాసులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించి సత్తాచాటాలి

ప్రపంచ మహిళా దినోత్సవంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్

గన్‌ఫౌండ్రి, మార్చి 10ప్రభాతవార్త: మహిళాలు అన్ని రంగాల్లో రాణించి సత్తాచాటాలని జాంబాగ్‌మాజీ కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్ అన్నారు.బొగ్గులకుంట పరిషత్తు హాల్‌లో నిర్వహించినప్రపంచ మహిళా దినోత్సవంలో భాగంగా ఆయన పాల్గొన్ని ప్రసంగించారు.మహిళాలు,విద్యా,వైద్యా,ఆర్థిక,వ్యాపార నైపుణ్యాభివృద్ధి సాధించాల్సిన అవసరంఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో శక్తి మండల్ అధ్యక్షురాలు రాధిక,రేణుక,బుచ్చమ్మ, అనుషా, సమ్మయ్య,శైలేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మవాణిలో కారుణ్య నియామకాన్ని అందచేసిన కమిషనర్ హనుమంతరావు

బేగంబజార్,మార్చి 10ప్రభాతవార్త: దేవాదాయ,ధర్మాధాయశాఖలో మొట్ట మొదటి సారిగా ఆ శాఖకమీషనర్ హనుమంతరావు చేపట్టిన ధర్మవాణి కార్యక్రమం తమ శాఖకు చెందిన ఉద్యోగులకుసత్వర న్యాయం చేకూర్చుతుందని దేవాదాయ శాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కాందూరికృష్ణమాచారి అన్నారు.ప్రతి సోమవారం కమీషనర్ సమక్షంలో నిర్వహిస్తున్న ధర్మవాణి కార్యక్రమం ద్వారా తెలంగాణలోని అర్చకులకు,ఉద్యోగులకు న్యాయం జరుగుతుందన్నారు.ధర్మవాణి కార్యక్రమంలో భాగంగా బార్గవి అనే మహిళాకు కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగంఇవ్వడంతో ఓ దేవదాయశాఖ ఉద్యోగ సంఘం అధ్యక్షులు కాందూరి కృష్ణామాచారి హర్షం వ్యక్తం చేశారు.ధర్మవాణి కార్యక్రమంలో80పైగా వినతులు అందచేసినట్లు చెప్పారు.ధర్మవాణి ఉద్యోగులకు,అర్చకులు కమీషనర్ హనుమంతరావుకు రుణపడి ఉంటారన్నారు.

మూసాపేట డివిజన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



శానిటేషన్ సిబ్బందిని సన్మానించిన దృశ్యం

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 10, ప్రభాతవార్త

కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట డివిజన్‌లో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సాబియ గౌసుద్దీన్, డాక్టర్ స్వప్న, అనిత శ్రీపాద్, ఉమావతి గౌడ్, భవాని, సావిత్రి, శారద, హరిత, స్వాతి, అనిత, శోభ, రమా, సుజాత శ్యామల, విష్ణు ముదిరాజ్ రవిసింగ్, కృష్ణా, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శానిటేషన్ సిబ్బందికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఆట పాటలతో కార్యక్రమం సంబరంగా కొనసాగింది.

రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డికి సత్కారం

చిక్కడపల్లి మార్చి 10, ప్రభాతవార్త :



వేం నరేందర్ రెడ్డి ని సత్కరిస్తున్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు సంగిశెట్టి జగదీశ్వర్

మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ సభ్యునిగా ఎన్నికవ్వడం పట్ల టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ సంగిశెట్టి జగదీశ్వర్ రావు హర్షం వ్యక్తం చేసారు. మంగళవారం నరేందర్ రెడ్డిని కలిసి సత్కరించారు. ప్రజాసేవలో ఆయనకున్న అంకిత భావం, నిబద్ధత మరెం దరికో స్ఫూర్తిదాయకమని జగదీశ్వ ర్ అన్నారు. నరేందర్ రెడ్డి రాష్ట్ర సమస్యలు పార్లమెంటులో బలంగా వినిపించబడ తాయని, ఆయన పదవీ కాలం విజ యవంతంగా సాగాలని ఆకాం క్షించారు. ప్రజలకు, దేశానికి సేవ చేసే క్రమంలో ఆయనకు మరింత శక్తి సామర్థ్యాలు చేకూరాలని జగదీశ్వర్ రావు ఆశాభావం వ్యక్తం చేశారు.

కేంద్రం విద్యుత్ సవరణ బిల్లు ఉపసంహరించుకోవాలి

- తెలంగాణ స్టేట్ పవర్ ఇంజనీర్స్ జెఎసి

విద్యుత్‌సౌధలో నిరసన తెలుపుతున్న ఇంజనీర్లు

హైదరాబాద్, మార్చి 10,ప్రభాతవార్త: కేంద్రప్రభుత్వం విద్యుత్ సరవణ బిల్లును ఉపసంహరించుకోవాలని లేకుంటే దేశవ్యాప్త సమ్మెకు వెనకాడేది లేదని తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ హెచ్చరించింది.ఈమేరకు మంగళవారంనేషనల్ కో ఆర్డినేషన్ కమిటీ అఫ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ పిలుపుమేరకు లంచ్ అవర్‌లో విద్యుత్ సౌదా, వరంగల్, డిస్టిక్ హెడ్ క్వార్టర్స్ అలాగే అన్ని జనరేటింగ్ స్టేషన్లలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా టిఎస్‌పిఈజేఏసీ సెక్రటరీ ఈ.శ్రీధర్, సదానందం, వెంకటేశ్వర్లు, తాజుద్దీన్, వజీర్‌లు మాట్లాడుతూ పార్లమెంట్‌లో విద్యుత్ సవరణ బిల్లు -2025ను ప్రవేశ పెట్టొద్దని ఈ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ బిల్లును రైతులు,వినియోగదారులు, ఉద్యోగులకు వ్యతిరేక చట్టంగా పేర్కొంటూ వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈబిల్లు ద్వారా కేంద్రం విద్యుత్ రంగాన్ని పూర్తిగా ప్రైవేటీకరించాలనుకుంటోందని, దీని వల్ల విద్యుత్ ధరలు పెరిగి రైతులు, సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండవన్నారు. ఈ బిల్లులోని సెక్షన్లు 1 4, 42, 43 ద్వారా ప్రైవేట్ కంపెనీలకు ప్రభుత్వ విద్యుత్ పంపిణీ సంస్థల నెట్‌వర్క్‌ను ఉపయోగించే హక్కు కల్పించబడుతుందని, వీలింగ్ ఛార్జీలు నామ మాత్రంగా ఉండటంతో ప్రభుత్వ సంస్థలు ఆర్థికంగా దెబ్బతింటాయని కావున కేంద్రం దీనిపై పునరాలోచించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్ గౌడ్, మేడి రమేష్, గోవర్ధన్, మోసెస్, శివశంకర్, జెఎల్ జనప్రియ, శ్రీనివాస్ రెడ్డి, సురేష్ కుమార్, వెంకటేష్, సురేష్, శ్రీనివాస్, కిషోర్, కిరణ్, విద్యాసాగర్, రవికుమార్, రాజేశ్వర్, సత్యనారాయణ రాజు, జి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు

డ్రైనేజీ పొంగింది...బురద నిలిచింది...దోమల దాడి పెరిగింది

బేగంపేట మార్చి 10,ప్రభాతవార్త

చుడవా పల్లి గల్లీలో పేరుకు పోయిన మురుగు.

డ్రైనేజీ పొంగు ఆగింది.బురద నిల్చింది.దోమల దాడి పెరిగింది.తమ గల్లీల్లో నిల్చి ఉన్న బురద ను తొలగించి దోమల దాడి నుంచి రక్షించాలని బేగంపేట ప్రకాశం నగర్ వాసులు అధికారులను వేడుకుంటున్నారు. ప్రకాశం నగర్ గుండ్ల నర్సింహస్వామి ఆలయం గల్లీలో డ్రైనేజీ పొంగుతుందని,తమకు మురుగు నుంచి రక్షణ కల్పించాలని,వెంటనే డ్రైనేజీ లీకులను అరికట్టాలంటూ స్థానికులు అధికారులు వేడుకున్న సంఘటనపై ఈ నెల 4వ తేదీన ప్రభాత వార్త హైదరాబాద్ మినీలో రోడ్లంతా మురుగు పరుగు పేరుతో కథనం ప్రచురితమైంది.మరుసటి రోజు 5వతేదీన సంబంధిత శాఖాధికారులు ఆ ప్రాంతాన్ని సందర్శించి పొంగుతున్న డ్రైనేజీ నీటిని ఎయిర్‌టెక్ మిషన్ల ద్వారా తొలగించారు.అయితే అప్పటి నుంచి రోడ్లపై బురద అలాగే పేరుకు పోయి ఉంది.దీంతో బురద వల్ల దోమల దాడి అధికమైందని స్థానికులు వాపోతున్నారు. అప్పటి నుంచి బురద అలాగే ఉండటంతో దోమలు దాన్ని ఆవాసాలుగా చేసుకున్నాయి.దీంతో ప్రతి రోజు సాయంత్రం సమయంలో దోమలు తీవ్రంగా దాడి చేస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.అలాగే చుడవాపల్లి గల్లీలో నాలా లో నుంచి మురుగు నీరు రిటన్ బస్తీలోకి వచ్చి చేరుతుందని,ఈ సమస్యలపై అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని,బురద ను వెంటనే తొలగించి,వీధులలో బ్లీచింగ్,ఫాగింగ్ చేయాలని స్థానికులు కోరుతున్నారు.

మహిళలు సాంకేతిక పరిజ్ఞాన్ని అందిపుచ్చుకోవాలి : జస్టిస్ రాధారాణి

మహిళా దినోత్సవ వేడుకల్లో ప్రసంగిస్తున్న జస్టిస్ జి.రాధారాణి. చిత్రంలో ఆర్.ఉమాదేవి

సైఫాబాద్, మార్చి 10 ప్రభాతవార్త: ప్రపంచంలో రోజు రోజుకు వస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని మహిళలు అందిపుచ్చుకుని అభివృద్ధి చెందాలని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జి.రాధారాణి పిలుపునిచ్చారు. మహిళలను పురుషులు గౌరవించాలని ఆమె సూచించారు. తెలంగాణ ప్రభుత్వ మహిళా పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మానవులు ఆయుషు పెరుగుతున్నదని, 80, 90 సంవత్సరాల పాటు జీవిస్తున్నారని, దీంతో అందరికి ప్రభుత్వం పెన్షన్ చెల్లించాలంటే ఆలోచనలో పడిందని, ప్రభుత్వానికి భారంగా మారిందన్నారు. పెన్షన్ పొందుతున్నవారందరూ అదృష్టవత్తులేనని, పెన్షన్ జీవితానికి ఒక భరోసా ఇస్తుందన్నారు. అమ్మాయిల పెళ్ళిని ఎంతో ఆడంబరంగా చేసేకంటే, ఆ డబ్బును విద్యకు, వ్యాపారానికి ఉపయోగిస్తే ఆమె జీవితం అద్భుతంగా మారుతుందన్నారు. ఈ సమావేశానికి అసోసియేషన్ రాష్ట్ర ఛైర్‌పర్సన్ ఆర్.ఉమాదేవి అధ్యక్షత వహించగా అసోసియేషన్ కన్వీనర్ ఎస్ఎంఎల్ నాగమాంభ, ఉపాధ్యక్షురాలు కె.ధనలక్ష్మి, నాగమణిరెడ్డి, లలిత, కో-కన్వీనర్ భాగ్యలక్ష్మి, కార్యదర్శి వరుధని, కోశాధికారి సుగుణ, సభ్యురాలు పద్మజారెడ్డి, రాధారుక్మిణి, శ్యామల పాల్గొన్నారు.

వీరాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

స్వామివారిని దర్శించుకున్న భక్తులు

సికింద్రాబాద్, మార్చి10 ప్రభాతవార్త: నామాలగుండులోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయాన్ని మంగళవారం సికింద్రాబాద్ నియోజకవర్గం మున్నూరుకాపు సంఘం నాయకులు దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త మున్నూరు చందు ఆహ్వానం మేరకు సంఘం అధ్యక్షుడు లింగిశెట్టి హనుమంతరావు ఆధ్వర్యంలో సభ్యులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.అనంతరం ఆలయ చైర్మన్ కాంచం రాము భక్తులను సత్కరించారు.రవి కాంతారావు, కుప్ప ప్రభాకర్, బాసాని కృష్ణ ప్రసాద్, కస్తూరి రామ్మోహన్, నారా కృష్ణ, సుంకరి రాము, ఎర్ర నరహరి, సామల వినోద్ సుఖేష్, షాకెల్ల మధు, తూము రాము, మూల సంపత్, వినబోతుల సాయికిరణ్, వై బాలకృష్ణ, రాచూరి లక్ష్మి, కస్తూరి వాణి, సుంకరి భానుమతి, గాజుల సంగీత, మామిడి వాణి, మామిడి పల్లవి తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 4న రాజేంద్రనగర్‌లో హిందూ సమ్మేళనం

హిందూ సమ్మేళనం సన్నాహక సమావేశంలో పాల్గొన్న పెండ్యాల రామకృష్ణ,,బాలరాజు ముదిరాజ్, డాక్టర్ అమరేందర్, వేముల రామకృష్ణ తదితరులు

హైదరాబాద్, మార్చి 10 ప్రభాతవార్త : రాజేంద్రనగర్‌లో వచ్చే నెల 4వ తేదీన హిందూ సమ్మేళనం నిర్వహించనున్నారు. రాజేందర్ హరిహర క్షేత్రం మైదానంలో ఏప్రిల్ 4న హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.భారీ ఎత్తున నిర్వహిస్తున్న ఈ సమ్మేళనం విజయవంతానికి నిర్వాహణ కమిటీనఇ ఎన్నుకున్నారు.ఈ కమిటీకి అధ్యక్షుడుగా పెండ్యాల రామకృష్ణను ఎన్నుకోగా కార్యానిర్వాహక అధ్యక్షుడిగా బాలరాజు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ అమరేందర్, కోశాది. కారిగా చిన్మయలను ఎన్నుకున్నారు. హిందూ సమ్మేళనం విజయవంతానికి నిర్వాహక కమిటీ ఏర్పాటుపై మాజీ సర్పంచ్ పెండ్యాల పాండు ఈ సందర్భంగా హ ర్షం వ్యక్తం చేశారు. ప్రచార కమిటీ తరఫున బిసి విద్యార్థి జెఏసి చైర్మన్ వేముల రామకృష్ణ ఈ విషయాన్ని తెలిపారు.

భక్తిరసభరితం అష్టలక్ష్మి వైభవం నృత్యరూపకం

రవీంద్రభారతి, మార్చి 10 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో శ్రీ మాతా సేవాసమితి ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో సంస్థ 15వ వార్షికోత్సవం, అంతర్జాతీయ మహిళా దినోత్సవాలను పురస్కరించుకుని విజయ సంస్థ అధ్యక్షురాలు డా. కుసుమ నిర్వహణలో జరిగిన వివిధ వేడుకలు అంబరాన్నంటాయి. ఇందులో భాగంగా మంజీరా అకాడమీ రేణుక ప్రభాకర్ నేతృత్వంలో కళాకారిణులు అత్యంత అద్భుతంగా ప్రదర్శించిన అష్టలక్ష్మి వైభవం నృత్యరూపకం భక్తిరసభరితంగా సాగి విచ్చేసిన అశేష ప్రేక్షకులను ఆధ్యాత్మికలోకంలో విహరింపజేసింది.

సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేత

అధికారులకు వినతి పత్రం అందజేస్తున్న సతీష్‌గుప్త

కంటోన్మెంట్, మార్చి10 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గం ఐదవ వార్డ్ పరిధిలో ఉన్న ఈస్ట్ మారేడ్పల్లి గాంధీ నగర్ బస్తీ, కాకగూడ బస్తీ, సంజీవయ్య నగర్ బస్తీ వాసుల కోరిక మేరకు ఆయా బస్తీలో పముఖ సామాజిక కార్యకర్త తెలుకుంట సతీష్ గుప్తా పర్యటించారు. స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చేసిన అందరి సమస్య ఒకటే... మంచినీటి సరఫరా నాలుగు, ఐదు రోజులకు ఒకసారి తాగునీటి సరఫరా జరుగుతోందని, పబ్లిక్ బోర్వెల్ నీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. వీధి దీపాల మరమ్మతులు, డ్రైనేజ్ మ్యాన్‌హోల్‌ల మరమ్మత్తులు లేక ఇబ్బందులు పడుతున్నామని వివరించారు. సమస్యలపై వినతి పత్రం అందజేసి కంటోన్మెంట్ ప్రజల దాహాని తీర్చాలని సతీష్ గుప్తా కోరారు అధికారులను కోరారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవాలి

అత్తాపూర్ మార్చి10,ప్రభాతవార్త : బిజెపి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవాలని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు సురెడ్డి వినయ్ రెడ్డి పేర్కొన్నారు.కాటేదాన్‌లో జరగనున్న డివిజన్ కార్యవర్గ సమావేశం నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై మంగళవారం బీజేపీ మైలార్దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు సురెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాబోయే డివిజన్ కార్యవర్గ సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు విస్తృతంగా చర్చలు జరిపారు. ఈ కార్యవర్గ సమావేశానికి ఇన్‌చార్జ్‌గా జోగు రవి కుమార్ బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమం నిర్వహణ, నాయకులు మరియు కార్యకర్తల సమన్వయం, సమావేశం నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు, కార్యాచరణ ప్రణాళిక వంటి విషయాలపై నాయకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.డివిజన్ స్థాయిలో పార్టీ బలోపేతం, బూత్ స్థాయి వరకు పార్టీ కార్యక్రమాలను విస్తరించడం, కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడం, ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ నాయకులు, అదికే రాజు గారు, బల్ల శ్రీనివాస్ యాదవ్, అడికే మహేందర్, వల్లూరి శ్రీనివాస్ , గూడూరి అంజయ్య. కార్యకర్తలు పాల్గొని సమావేశం విజయవంతం కావాలని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

ఫాసిజంపై పోరాటంతోనే దేశరక్షణ : పరకాల ప్రభాకర్

ప్రసంగిస్తున్న ప్రముఖ ఆర్థికవేత్త పరకాల ప్రభాకర్

చిక్కడపల్లి మార్చి 10 ప్రభాతవార్త : ఫాసిజం, సామ్రాజ్యవాద ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడటం ద్వారానే దేశాన్ని కాపాడుకోగలమని ప్రముఖ ఆర్థికవేత్త పరకాల ప్రభాకర్ అన్నారు. మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) 10వ వర్ధంతి సభ జరిగింది. ముఖ్య అతిథిగా పరకాల ప్రభాకర్ ప్రసంగించారు. ఫాసిజం అనేది సమాజంలోకి నిశ్శబ్దంగా ప్రవేశిస్తుందని, ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. మణిపూర్ ఘటనలు, మత ఉన్మాదం వంటివి ఫాసిజానికి నిదర్శనాలని, వీటిని అంగీకరిస్తే భవిష్యత్తు ఉండదని హెచ్చరించారు. ఇంకొద్ది రోజుల తర్వాత సభ పెట్టుకునే హక్కు కూడా లేకుండా పోతున్నది అన్నారు. కేంద్ర ప్రభుత్వం మత ఉన్మాదాన్ని రెచ్చగొడుతున్నారు. మొత్తం సమాజాన్ని ఉన్మాద స్థితికి తీసుకెళ్తున్నారు. జర్మని ఫాసిజం ద్వారా అరవయి లక్షల మందిని కోల్పోయాం అన్నారు. నాజీ ఇజం మంచిదే అనే దుస్థితి దాపురించిందన్నారు. ఫాసిజం పద్ధతులను అంగీకరించడం ద్వారా భవిష్యత్తు జీవితమే ఉండదు అన్నారు. మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు మాట్లాడుతూ.. అమెరికా వంటి సామ్రాజ్యవాద దేశాలు ఇతర దేశాల వనరుల కోసం యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తున్నాయని విమర్శించారు. ఇరాన్, వెనిజులా వంటి దేశాల విషయంలో అమెరికా వైఖరిని, దానికి కేంద్ర ప్రభుత్వం మద్దతు తెలపడాన్ని ఆయన తప్పుబట్టారు. ట్రంప్, మోదీల ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, ఐ.వి. రమణారావు, రంగయ్య, కె. రమ, వి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్న ఈ సభలో తొలుత రాయల సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు జి. వెంకటేశ్వరరావు, గుర్రం అచ్చయ్య, పి. నరేందర్ సహా సుమారు 400 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ డిమాండ్

నిరసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతున్న ప్రొఫెసర్ హరగోపాల్.

మెహిదీపట్నం, మార్చి 10, ప్రభాతవార్త : పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలనీ కోరుతూ తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మాసాబ్ ట్యాంక్ లోనీ సంక్షేమ భవన్ ముందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో ప్రొఫెసర్ హరగోపాల్ పాల్గొని మాట్లాడుతూ...ప్రభుత్వ అధికారులు పాలకులు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోకుండా విద్యపై నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. విద్యాశాఖలో గ్రేడ్ 2 పండితులుగా, పిఈటిలుగా పనిచేసిన టీచర్లకు రెండు సంవత్సరాల క్రితమే స్కూల్ అసిస్టెంట్లుగా అప్డేట్ చేశారని గుర్తు చేశారు. ఒకే అర్హతలుగా పని విధానం ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న 232 తెలుగు పండిత్, 101 ఇండిపెండెంట్, 90 పోస్టులను స్కూల్ అసిస్టెంట్లుగా ఉన్నతికరించడంలో ప్రభుత్వం అలసత్వం వహిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. 423 గ్రేడ్ 2 పోస్టులను వెంటనే ఉన్నతికరించి పదోన్నతలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ప్రెసిడెంట్ టీచర్లను రెగ్యులర్ చేయడంతో పాటు టైం స్కేల్ వర్తింప చేయాలన్నారు. కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలను పదవ తరగతి వరకు అప్ గ్రేడ్ చేసి, అన్ని సబ్జెక్టులకు టీచర్లను నియమించాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక టిఆర్టి నిర్వహించి ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయడంతో పాటు ఆశ్రమ పాఠశాలలో కంప్యూటర్ సైన్స్ ల్యాబ్‌లను, గ్రంథాలయాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని జిల్లాలలో ఒకే విధమైన పర్యవేక్షణ అకాడమిక్ విధానము అమలు చేయాలనీ, సర్వీస్ పర్సన్ తో పాటు గిరిజన సంక్షేమ శాఖ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను పిఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేసి, పాఠశాలలకు అన్ని రకాల గ్రాంట్‌లను విడుదల చేయాలన్నారు.

ఉద్యమకారుల ఆశయాలు సాధిద్దాం : నరసయ్య

రాంనగర్ చౌరస్తా అమరవీరుల స్థూపం వద్ద నినాదాలు చేస్తున్న

చిక్కడపల్లి మార్చి 10 (ప్రభాతవార్త) : తెలంగాణ ఉద్యమ చరిత్రలో మైలురాయిగా నిలిచిన మిలియన్ మార్చ్ స్ఫూర్తితో, ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలంగాణ జనసమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు, ముషీరాబాద్ జేఏసీ మాజీ చైర్మన్ ఎం. నరసయ్య పిలుపునిచ్చారు. మిలియన్ మార్చ్ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం రాంనగర్ చౌరస్తాలోని అమరవీరుల స్థూపం వద్ద ఆయన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడుతూ.. ఆనాడు ట్యాంక్ బండ్‌పై అడుగు పెట్టిన తొలి బృందాల్లో ముషీరాబాద్ జేఏసీ నాయకులు ఉన్నారని గుర్తుచేసుకున్నారు. రాష్ట్రం సిద్ధించినా ఉద్యమకారుల సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేలా ఒత్తిడి పెంచుతామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు కేబుల్ రవి, రోషం బాలు, కె. వెంకటేశ్వర్లు, ముత్యం బాలరాజు గౌడ్, బుజ్జి వెంకటేశ్వరరావు, కాకునూరి సుధాకర్, నర్సింగ్ ముదిరాజ్, కమలాకర్ రెడ్డి, కె. శ్రీనివాస్, భిక్షపతి యాదవ్, సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి,సంప్రదాయాల రక్షణకవచాలు గ్రామదేవత ఉత్సవాలు : గౌతమ్ గౌడ్

మదీనాగూడ రేణుకాఎల్లమ్మతల్లి దేవాయలంలో పూజలు నిర్వహించిన గౌతమ్‌గౌడ్

శేరిలింగంపల్లి,, మార్చి 10 ప్రభాతవార్త

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల రక్షణకవచాలుగా గ్రామదేవత ఉత్సవాలను జరుపుకోవడం ముదావహమని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నేత బాలింగ్ గౌతమ్‌గౌడ్ అన్నారు. స్థానిక మదీనాగూడలో కొలువుదీరిన శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మతల్లి ఆలయ వార్షిక కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త గౌతం గౌడ్ మాట్లాడుతూ.. లోక కళ్యాణార్థం నిర్వహించిన అమ్మవారి కళ్యాణ మహత్సవం జరిపించటం అదృష్టంగా భావిస్తున్నామన్నారు.అమ్మవారి ఆశీస్సులతో నియోజక వర్గ ప్రజలందరూ సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆయన కోరారు. తెలంగాణ సంస్కృతిని, సంప్రదాయాలను కాపాడుకోవడంలో ఇలాంటి ఉత్సవాలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. భక్తిభావం సమాజంలో ప్రజల ఐక్యతను పెంచుతుందన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ధర్మకర్తల మండలి సభ్యులు గౌతమ్‌గౌడ్‌ను ఘనంగా సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు, పుర ప్రముఖులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సలీమ్‌బాబానగర్‌లో అక్రమ నిర్మాణాన్ని కూల్చిన రెవెన్యూ అధికారులు

యూసుఫ్‌గూడ, మార్చి 10, ప్రభాతవార్త : ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే తగిన విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఖైరతాబాద్ రెవెన్యూ మండల అధికారులు హెచ్చరించారు. రహమత్‌నగర్ డివిజన్ పరిధిలోని సలీమ్‌బాబానగర్ బస్తీలో కొందరు గత కొద్దిరోజుల క్రితం ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి అక్రమ నిర్మాణం చేపట్టారు. ఖైరతాబాద్ రెవెన్యూ మండల పరిధిలోకి వచ్చే స్థలంలో గతంలో 2018లో ఇదే మాదిరిగా నిర్మాణం చేపడుతుంటే మండల రెవెన్యూ అధికారులు ప్రభుత్వ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. అయితే కొందరు ఆ బోర్డును తొలగించి అక్రమ నిర్మాణం చేపట్టారు. ఈ విషయమై స్థానికులు మండల అధికారులకు ఫిర్యాదు చేశారు. దానిపై స్పందించిన అధికారులు మంగళవారం కూల్చి వేశారు. మళ్లీ ఆ స్థలంలో నిర్మాణాలు చేపట్టకుండా తగిన విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలి : సీఐ విజయ్

మహిళా సిబ్బందిని సత్కరిస్తున్న చందానగర్ సీఐ విజయ్,తదితరులు

శేరిలింగంపల్లి,, మార్చి 10 ప్రభాతవార్త

మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభను కనబరుస్తూ ఉన్నత స్థానాలకు ఎదగాలని చందానగర్ పోలీస్‌స్టేషన్ సీఐ విజయ్ అన్నారు. చందానగర్ పోలీస్‌స్టేషన్ లో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. చందానగర్ స్టేషన్ హౌజ్ అధికారి విజయ్ శంకర్ ఆధ్వర్యంలో మహిళా సిబ్బంది, మహిళా ఎస్ఐ సంధ్యగొట్టిపర్తి,మహిళా సిబ్బంది జ్యోతమ్మ, సరస్వతి,నరసమ్మ,స్వప్న,నవనీత,పుష్పలీల,పెంటమ్మ,అరుణ,చైతన్య,జయమ్మ,తులసీ,యాదమ్మలను ఘనంగా సత్కరించి కానుకలను అందజేశారు.ఈసందర్భంగా కేక్‌కట్‌చేసి మహిళా ఉద్యోగినులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో ఎస్ఐలు ఆంజనేయులు, ఖాజా మొయినుద్దీన్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదివి ఫలితాలు సాధించాలి

విద్యార్థులకు సూచనలు, సలహాలు అందజేస్తున్న లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ వెంకట్‌రావు కెల్లా.

యూసుఫ్‌గూడ, మార్చి 10, ప్రభాతవార్త : విద్యార్థులు 10వ తరగతి వార్షిక పరీక్షల్లో కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ వెంకట్‌రావు కెల్లా అన్నారు. మంగళవారం గాయిత్రినగర్‌లోని జెనక్స్‌పాఠశాలలో లయన్స్ క్లబ్ బంజారాహిల్స్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వెంకట్ రావు మాట్లాడుతూ రాబోయే పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడి లోనవకుండా ఆలోచనతో చదువకుని ఉత్తమంగా ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లయన్ కృష్ణా, మాజీ అధ్యక్షులు కైలాష్, పాఠశాల డైరెక్టర్ శ్రీలత, ప్రిన్సిపల్ జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

సిఎం రేవంత్ రెడ్డికి స్వాగతం పలికిన కొలన్ హన్మంత్ రెడ్డి

నిజాంపేట్, మార్చి 10, ప్రభాతవార్త



కూకట్‌పల్లి నియోజకవర్గంలోని నల్ల చెరువు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి పుష్పగుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన నాయకులు, ప్రజలతో కలిసి ముఖ్యమంత్రిని ఆహ్వానించారు. నల్ల చెరువు అభివృద్ధి పనుల ప్రారంభంతో ప్రాంతీయ ప్రజలకు మరింత సౌకర్యాలు కలుగనున్నాయని నాయకులు తెలిపారు.

వాహనాదారులు ప్రత్యామ్నాయం మార్గాలు చూసుకోవాలి

అత్తాపూర్ మార్చి 10, ప్రభాతవార్త :

సిసి రోడ్డు పనులు నేపథ్యంలో వాహనాదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని రాజేంద్రనగర్ ట్రాఫిక్ సిఐ రాజు పేర్కొన్నారు.మంగళవారం లక్ష్మీగూడకు వెళ్లే మార్గంలో జరుగుతున్న సిసి రోడ్డు పనులు పరిశీలించి ట్రాఫిక్‌పై సిబ్బందితో సమీక్షించారు.అనంతరం ట్రాఫిక్ సిఐ రాజు మాట్లాడుతూ...లక్ష్మీగూడ వెళ్లే ప్రధాన రహదారిపై సిసి రోడ్డు పనులు జరుగుతున్నందున ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుందని కావున వాహనదారులు చంద్రా యణగుట్ట నుండి మైలార్‌దేవ్‌పల్లి, ఆరాంఘర్ చేరుకోవడానికి పహడిషరీఫ్ లేదా ఫలక్‌నుమా ద్వారా ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించాలని సూచించారు.

18 ఎకరాల ఖాళీ స్థలాలనికి ప్రహారీగోడ నిర్మించాలి

మహేంద్రహిల్స్‌లో 18 ఎకరాల హౌజింగ్ బోర్డు స్థలాన్ని పర్యవేక్షించిన జిహెచ్ఎంసి కమీషనర్ కర్ణన్, హౌజింగ్ ఎండి గౌతమ్ తదితరులు

కంటోన్మెంట్, మార్చి 10 ప్రభాతవార్త: సికింద్రాబాద్ మారేడ్‌పల్లి మండలం మహేంద్రహిల్స్‌లోని సర్వేనెం 844బై 1 ఉన్న 18 ఎకరాల ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని మంగళవారం గృహ నిర్మాణ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, హౌజింగ్ బోర్డు మేనేజింగ్ డైరెక్టర్ వి.పి. గౌతమ్‌లు పర్యవేక్షించారు. హౌజింగ్ బోర్డుకు కెటాయించిన 18 ఎకరాల ఖాళీ స్థలానికి ప్రహారీగోడ (కంచె) ను ఏర్పాటు చేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణాన్ హౌజింగ్ ఎండి వి.పి.గౌతమ్‌లు ఇంజనీర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ ఆర్‌డిఓ సాయిరాం, ల్యాండ్ అక్విజేషన్ ఆఫీసర్ మధుకర్ రెడ్డి, హౌజింగ్ బోర్డు ఈఈ బాబురావ్, మారేడ్‌పల్లి తహశీల్దార్ అసదుల్లాన్, మండల సర్వేయర్ శ్రీనివాస్ చారి పాల్గొన్నారు.

ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్

అధికారులతో సమావేశమైన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

కంటోన్మెంట్, మార్చి 10 ప్రభాతవార్త: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు వివిధ విభాగాల అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ సూచించారు. మంగళవారం పికెట్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మల్కాజిగిరి జోనల్ మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోండా డివిజన్‌లోని వివిధ బస్తీలు, కాలనీల్లో వంద శాతం వీధి దీపాలు వెలుగాలని, నాలాలు, డ్రైనేజీలు శుభ్రం చేయాలని, పార్కులను అభివృద్ధి చేసి వాటిలో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి పనులను చేపట్టేందుకు అధికారులు ప్రతిపాదనలు పంపిస్తే వెంటనే నిధులు మంజూరు చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి సర్కిల్ డిప్యూటీ కమీషనర్ డాకు నాయక్, ఇంజనీర్లు వెంకటేశ్వర్లు, దీపిక, వరున్ దేవ్, శానిటేషన్ విభాగం అధికారులు సందీప్, హరిత పాల్గొన్నారు.

బిసి డిక్లరేషన్ హామీలను అమలు చేయాలి : శ్రీనివాస్

డిప్యూటీ తహసీల్దార్ ఉమా మహేశ్వర రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న పాలబిందెల శ్రీనివాస్

నిజాంపేట్, మార్చి 10, ప్రభాతవార్త

బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు మంగళవారం బాచుపల్లి మండల డిప్యూటీ తహసీల్దార్ ఉమా మహేశ్వర రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి నాయకులు పాలబిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బీసీల అభివృద్ధికి ప్రతి సంవత్సరం బడ్జెట్‌లో రూ.20,000 కోట్లను కేటాయిస్తామని హామీ ఇచ్చిందన్నారు. అలాగే వివిధ సామాజిక తరగతులకు ఆర్థిక సహాయాలు, చేతివృత్తుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఇవ్వాలని ప్రకటించిందని గుర్తు చేశారు. రాబోయే వారం రోజుల్లో ప్రవేశపెట్టనున్న తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు రూ.55 వేల కోట్ల నిధులు కేటాయించి, కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను నిజాయితీగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఇందిరమ్మ కాలనీ డివిజన్ కార్యదర్శి పొన్నకంటి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

హిందూ స్మశాన వాటికకు భూమి కేటాయింపు

నిజాంపేట్, మార్చి 10, ప్రభాతవార్త

బాచుపల్లి మండల పరిధిలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయానికి చెందిన సర్వే నంబర్ 186లో హిందూ స్మశాన వాటిక కోసం 2 ఎకరాల భూమిని ముందస్తు పొజిషన్‌గా మున్సిపల్ శాఖకు అప్పగించినట్లు అధికారులు వెల్లడించారు. దీంతో కాలనీ వాసులు చేపట్టిన నిరసనకు తాత్కాలిక పరిష్కారం లభించింది. తమ ప్రాంతంలో హిందూ స్మశాన వాటిక లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొంటూ కాలనీ వాసులు బాచుపల్లి మండల కార్యాలయం వద్ద నిరసనకు దిగారు. నిజాంపేట్ సర్కిల్ 14 బ్లాక్‌కు చెందిన ఓ బాలిక అనారోగ్యంతో మృతి చెందగా, దహన సంస్కారాల నిర్వహణకు సరైన స్థలం లేక ఇబ్బంది పడాల్సి వచ్చిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే 2019లో ప్రభుత్వం స్మశాన వాటిక కోసం 3.2 ఎకరాల భూమిని కేటాయించినప్పటికీ, ఆరు సంవత్సరాలు గడిచినా భూమి పొజిషన్ ఇవ్వకపోవడంపై కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో అధికారులు కలెక్టర్‌తో చర్చించి, సర్వే నంబర్ 186లో 2 ఎకరాలను హిందూ స్మశాన వాటిక కోసం ముందస్తు పొజిషన్‌గా మున్సిపల్ శాఖకు అప్పగించినట్లు హామీ ఇచ్చారు. పోలీసుల సమక్షంలో అధికారుల భరోసా పొందిన అనంతరం కాలనీ వాసులు తమ నిరసనను విరమించారు. ప్రభుత్వం త్వరితగతిన స్మశాన వాటిక అభివృద్ధి పనులు ప్రారంభించాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళికలో స్వచ్ఛత కార్యక్రమాలు

కొంపల్లి, మార్చి 10, ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఐదవ రోజు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కొంపల్లి సర్కిల్ 56లో స్వచ్ఛత చర్యలను మరింత బలోపేతం చేసే దిశగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్ఏటి బృందాలు ప్రాంతాలను సందర్శించి చెత్త సేకరణ సేవలు అందని ఇళ్లను గుర్తించి వెంటనే సంబంధిత స్వచ్ఛ సాథీలకు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా అధికారులు ప్రజలకు ఇంటింటి చెత్తను సరైన విధంగా అందజేయాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో మున్సిపాలిటీకి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమం డిప్యూటీ కమీషనర్ ఎన్. కృష్ణారెడ్డి పర్యవేక్షణలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొని విజయవంతంగా నిర్వహించారు.

తెలంగాణ ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ అండ్ సివిల్ డిఫెన్స్ విభాగం ఆధ్వర్యంలో యువతను అత్యవసర పరిస్థితుల్లో స్పందనకారులుగా తీర్చిదిద్దేందుకు సివిల్ డిఫెన్స్ వాలంటీర్ ట్రైనింగ్‌లో ఫైర్ ఫైటింగ్ శిక్షణ ఇస్తున్న దృశ్యం

సీతారాముల తిరుకల్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రిక విడుదల

శ్రీ సీతారామచంద్ర తిరుకల్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న ఆలయ ప్రతినిధులు

చాంద్రాయణగుట్ట, మార్చి10, ప్రభాతవార్త : పాతబస్తీ ఉప్పుగూడ మల్లికార్జుననగర్‌లోని శ్రీ విఘ్నేశ్వర సాయిధామంలో జరిగే 25వ శ్రీ సీతారామచంద్ర తిరుకల్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను మంగళవారం ఆలయ కమిటీ ఆవిష్కరించింది. ఆలయ చైర్మన్ మిద్దెల చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ చైర్మన్ మునిగంటి సుశీల్ కుమార్ చారి, అధ్యక్షులు బొడ్డు వెంకటేష్, వర్కింగ్ ప్రసిడెంట్ కాస దయానంద్, ప్రధాన కార్యదర్శి పగిళ్ల నరేందర్‌రెడ్డి, కోశాధికారి గుండు శ్రీకాంత్, కంపెనీ మల్లేష్, డి.మనీష్‌లచే ఆలయంలో స్వామివార్లకు బొజ్జన పంతులు ప్రత్యేక పూజలు జరిపించారు. ఆహ్వాన పత్రికలకు పూజలు నిర్వహించి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఉత్సవ వివరాలను వెల్లడించింది. ఈనెల 25న శ్రీ సీతారామచంద్రుల 25వ వార్షిక కల్యాణోత్సవాలు ప్రారంభమై మూడు రోజుల పాటు జరుగుతాయన్నారు. 25వ తేదీ బుధవారం సాయంత్రం సామూహిక లలిత శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణం, 26వ తేదీ గురువారం ఉదయం గణపతి పూజ, ధ్వజారోహణం, నవగ్రహ పూజ, హనుమతోత్సవం (ఆకుపూజ), దత్తాత్రేయ, షిర్డీసాయి పూజ, మధ్యాహ్నం ప్రసాద వితరణ, సాయంత్రం శ్రీ సీతారామ సమేత లక్ష్మణ, హనుమ వార్ల అభిషేకం, శ్రీరామ తారక మంత్ర జపయజ్ఞం, రాత్రికి దీపాలంకరణ సేవ, 27వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు శ్రీ సీతారాముల తిరు కల్యాణ మహోత్సవం, మధ్యాహ్నం 2గంటలకు స్వామివారి పట్టు వస్త్రాలు, ముత్యాల వేలంపాట, సాయంత్రం 4గంటలకు శ్రీ సీతారాముల గ్రామోత్సవం ఉంటుందని పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆ సీతమ్మ రామయ్యల అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారు.

ప్రకాశంనగర్ ఎక్స్‌టెన్షన్‌లో రోడ్లు ఆక్రమించి పార్కింగ్

-ఫుట్‌పాత్‌లు ఆక్రమించి షాపుల ఏర్పాటు

బేగంపేట మార్చి 10, ప్రభాతవార్త

రోడ్డుపైనే పార్కింగ్ చేసిన వాహనాలు.

పకాశంనగర్ ఎక్స్‌టెన్షన్ లో రోడ్లు ఆక్రమించి పార్కింగ్ చేస్తున్నారని, ఫుట్‌ఫాత్‌లు ఆక్రమించి షాపుల ఏర్పాటు చేస్తున్నారని దీంతో ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తడంతో పాటు వాహనాల పార్కింగ్ తో ఏ సమయంలో ఏ ప్రమాదం జరుగుతుందోనంటూ లిటిల్ బేగంపేట కాలనీ వాసులు వాపోతున్నారు. ఎవరివో తెలయదు. ఎక్కడి నుంచి ఇక్కడ పార్కింగ్ చేస్తున్నారో తెలియదని వాటి వల్ల ఏమైనా అనుకోని ఘటనలు జరిగితే ఎలా అంటూ వారు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉంటే నిలిపి ఉన్న వాహనాల పక్కనే కొందరు చెత్త కవర్లు, చెత్త, వ్యర్థాలను పడవేస్తుండటంతో ఈ ప్రాంతం తీవ్ర దుర్వాసన వెదజల్లుతుందని స్థానికులు వాపోతున్నారు. నిత్యం ఎంతో రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ఇలా అక్రమ పార్కింగ్ చేస్తుండటంపై ప్రకాశంనగర్ లిటిల్ బేగంపేట వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానికంగా ఈ సమస్యను సంబంధిత శాఖాధికారుల దృష్టికి తీసికెళ్తున్నామని, అయినా తమ కాలనీ ముందు అక్రమ పార్కింగ్ చేస్తున్నారని, వెంటనే అక్రమ పార్కింగ్ ను తొలగించాలని, ఫుట్‌ఫాత్ ను కబ్జా చేసి ఏర్పాటు చేసిన చిరు దుకాణాలను వెంటనే తొలగించి ఈ ప్రాంత వాసులు వాకింగ్ చేసుకునేందుకు ఫుట్‌ఫాత్‌లను వినియోగం లోకి వచ్చేలా చూడాలని కాలనీ నివాసి లక్ష్మి తురగా అధికారులను కోరుతున్నారు.

ఆలయాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

1వ వార్డు బాపూజీ నగర్‌లో నల్లపోచమ్మ దేవాలయం వద్ద అన్నదానం చేస్తున్న జంపనప్రతాప్ తదితరులు

కంటోన్మెంట్, మార్చి 10 ప్రభాతవార్త: ఆలయాల అభివృద్ధికి దాతలు సహకరించాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ తెలిపారు. ప్రముఖ సంఘ సేవలకులు, లయన్స్‌క్లబ్ ప్రతినిధి ఎస్.వి.పృథ్వీనాథ్ ఆధ్వర్యంలో మంగళవారం బోయిన్‌పల్లి బాపూజీ నగర్‌లోని శ్రీదేవీ నల్లపోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపి పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రేమ్ ముదిరాజ్, అజిత్ కళ్యాణ్, నర్సింహ్మ, శ్రీకాంత్, రామారావ్ పాల్గొన్నారు.

మహిళను గౌరవిస్తేనే సమాజ వికాసం : స్రవంతి

కుప్పపద్మజకు పురస్కారం ప్రదానంచేస్తున్న స్రవంతి, శైలజ, వంశీరామరాజు తదితర అతిథులు

నాంపల్లి, మార్చి 10 ప్రభాతవార్త : మహిళా దినోత్సవమంటూ సంవత్సరానికి ఒక్కరోజే వేడుక జరుపుకోవడం కాదని, మహిళను అనుదినం గౌరవిస్తేనే కుటుంబం, యావత్ సమాజం విరిసిల్లుతుందని ప్రముఖ చిత్రకారిణి, ప్రఖ్యాతనటి జమున రమణారావు కుమార్తె జూలూరు స్రవంతి అన్నారు. వంశీ సంస్థలు నిర్వహించి అంతర్జాతీయ మహిళాదినోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్రవంతి వంశీ సంస్థల వ్యవస్థాపక అధినేత కళాబంధు శిరోమణి వంశీ రామరాజు, సుంకరపల్లి శైలజ తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనం చేసి మహిళా దినోత్సవ వేడుకలను ప్రారంభించి మాట్లాడారు. స్త్రీకి భారత సమాజంలో ప్రత్యేకస్థానం, గుర్తింపు ఉందని, తల్లినే కనిపించే ప్రథమ దైవంగా, కుటుంబాన్ని సన్మార్గంలో పయనింపజేసే గురువుగా భావిస్తారని తెలిపారు. అనంతరం స్రవంతి అతిథులతో కలిసి వంశీ–జమున అంతర్జాతీయ మహిళా పురస్కారంతోపాటు ఆయా రంగాల్లో పలువురు మహిళామణులకు విశిష్ట మహిళా పురస్కారాలు, సాహిత్యరంగ పురస్కారాలు, సంగీతరంగ పురస్కారాలు, సామాజిక సేవారంగ పురస్కారాలు ప్రదానంచేసి శుభాభినందనలు తెలిపారు. సభకుముందు సరస్వతి కరవదిచే జమున ఏకపాత్రాభినయం ప్రఖ్యాతనటి జమునను సాక్షాత్కరింపజేసింది.

మహిళా చైతన్యంతోనే మానవ మనుగడ సాఫల్యం

జి.వసుంధరను సత్కరిస్తున్న దుర్గ తదితర భారత్ వికాసపరిషత్తు ప్రముఖ మహిళామణులు

రవీంద్రభారతి, మార్చి 10 ప్రభాతవార్త : ఎప్పుడైతే సమాజంలో మహిళలు చైతన్యవంతులు అవుతారో అప్పుడే మానవ మనుగడ సాఫల్యమవుతుందన్న ఆంధ్ర మహిళాసభ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జివిఎల్‌కె.దుర్గ స్త్రీలు ఓర్పు, సహనంతో తగిన నిర్ణయాలు తీసుకున్నప్పుడే కుటుంబ వ్యవస్థ, దేశం ప్రగతిపథంలో పయనిస్తుందని స్పష్టం చేశారు. ప్రముఖ సంస్థ తెలంగాణ ప్రాంత భారత్ వికాస పరిషత్ ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షుడు నాగశేఖర్‌గుప్తా సభాధ్యక్షతన జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఖజానా గణాంకశాఖల ఉపసంచాలకురాలు జి.వసుంధర మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా ప్రతీ మహిళా ప్రవర్తనా సరళి ఉంటుందని, ఆధునికత పేరుతో అప్రతిష్టపాలు చేయొద్దని హితవుపలికారు. ఈ సందర్భంగా మాధవి మోహన్, సమిత, లలిత, చైతన్య, సుజాత, సూర్యకుమారి, అంబికలు మహిళలకు వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమాన్ని సాధన నరసింహాచార్య, లక్ష్మణరావు, ఫణికుమార్ శివరామకృష్ణలు పర్యవేక్షించారు.

రంజాన్ పనులు త్వరగా పూర్తి కావాలి : జెడ్సీ

ఇంజనీరింగ్ అధికారులతో అభివృద్ధి పనుల గురించి సమీక్షిస్తున్న జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి

చాంద్రాయణగుట్ట, మార్చి 10, ప్రభాతవార్త : రంజాన్ సందర్భంగా చేపట్టిన అభివృద్ధి, మరమ్మత్తు, నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలని జీహెచ్‌యంసీ చార్మినార్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం నర్కి పూల్‌బాగ్‌లోని జోనల్ కార్యాలయంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా జెడ్సీ మాట్లాడుతూ జోన్ పరిధిలోని అన్ని సర్కిళ్లలో జరుగుతున్న అభివృద్ధి పనులు, రోడ్లు, డ్రైనేజీ, పార్కుల మరమ్మతులు, ఇతర ప్రజా సదుపాయాల నిర్వహణపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులు వేగంగా, నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా మసీదులు, ప్రార్థనా స్థలాల పరిసరాల్లో శుభ్రత, రోడ్ల మరమ్మత్తులు, శానిటేషన్, వీధి దీపాల నిర్వహణ, ఇతర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. ఈ సమావేశంలో ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ ఇందిరా, ఈఈ షేక్ సనావుద్దీన్, ఎలక్ట్రికల్ డిఈ సత్యానారాయణ రెడ్డి, డిఈలు, ఏఈలు, అధికారులు పాల్గొన్నారు.

నగరంలో జరిగిన ఫ్యాషన్ షోలో పాల్గొన్న మోడల్స్

మహిళాభ్యున్నతికి సావిత్రిబాయి పూలే కృషి

శేరిలింగంపల్లి, మార్చి 10 ప్రభాతవార్త : మహిళా వికాసం, అభ్యున్నతికి విశిష్టమైన కృషిచేసి విజ్ఞాన జ్యోతులు వెలిగించిన ధీరవనిత సావిత్రిబాయి పూలే చిరస్మరణీయురాలని మదర్ సేవా సమితి ట్రస్టు ఛైర్మన్ బద్దం కొండల్‌రెడ్డి కొనియాడారు. స్వర్గీయ సావిత్రిబాయిపూలే వర్ధంతిని పురస్కరించుకుని పాపిరెడ్డినగర్‌కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను, ఇతర ఉపాధ్యాయ సిబ్బందిని ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో కొండల్‌రెడ్డి మాట్లాడుతూ.. శతాబ్దాలుగా దళిత, బహుజనులతో పాటు మహిళలు కుల వ్యవస్థ కబంద హస్తాలలో విద్యకు దూరమై వివక్షతకు గురయ్యారని, అలాంటి పరిస్థితులల్లో మహిళలను విద్యను ప్రొత్సహించటంతో పాటు బాల్యవివాహాలు, సతిసహగమనం వంటి చాందసబావాలను రూపుమాపిన ధీరవనితగా సావిత్రిబాయిపూలే చిరస్మరణీయురాలన్నారు. సామాజిక సంఘ సంస్కరణలతో పూలే దంపతులు దేశానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు కే.లింగారెడ్డి, పి.రాంబాబు, ఎస్‌పిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు భాస్కర్, ఉపాధ్యక్షులు హరిశ్వర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మహిళా ఉపాధ్యాయులు విమల, అనిత, దీపిక, అశ్విని పాల్గొన్నారు.

సావిత్రిబాయిపూలే వర్ధంతిని పురస్కరించుకుని మహిళా ఉపాధ్యాయులను సత్కరించిన మదర్‌సేవా సమితి ప్రతినిధులు

కత్తితో సంచరిస్తున్న ఆటోడ్రైవర్‌కు జైలు

చాంద్రాయణగుట్ట, మార్చి 10, ప్రభాతవార్త : పదునైన ఆయుధంతో సంచరిస్తున్న ఒక ఆటోడ్రైవర్‌కు కోర్టు రెండు రోజుల జైలుశిక్ష విధించినట్లు చాంద్రాయణగుట్ట ఇన్‌స్పెక్టర్ ఆర్.గోపి తెలిపారు. వివరాలలోకి వెళితే... సైదాబాద్‌కు చెందిన ఆటోడ్రైవర్ కావేటి శశికాంత్ (23) చాంద్రాయణగుట్ట ప్రాంతంలో పదునైన ఆయుధంతో తచ్చాడుతున్నాడు. అనుమానం వచ్చిన పోలీసులు అతనిని అదుపులోకి తీసుకొని విచారించగా అతని వద్ద పదునైన కత్తి లభించింది. దీంతో అతనిపై ఈపెట్టీ కేసు నమోదు చేసి నాంపల్లిలోని 9వ ఎస్ఎంఎం కోర్టులో హాజరు పరిచారు. కేసును విచారించిన కోర్టు ఆటోడ్రైవర్ శశికాంత్‌కు రెండు రోజుల జైలుశిక్ష విధించింది. పోలీసులు అతనిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

బడ్జెట్ సమావేశాల్లో ఫీజుల బకాయిలను విడుదల చేయాలి : జాజుల శ్రీనివాస్‌గౌడ్

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్

సైఫాబాద్, మార్చి 10 ప్రభాతవార్త: ఈ నెల 16వ తేదీ నుంచి ప్రారంభం కానున్న బడ్జెట్ సమావేశాల్లో ఫీజులు రీయంబర్స్‌మెంట్‌కోసం తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నిధులను విడుదల చేయాలని తెలంగాణ బిసి జెఎసి ఛైర్మన్ జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఫీజుల రీయంబర్స్‌మెంట్ సాధన కోసం ఈ నెల 15వ తేదీన ఇందిరాపార్కు ఎదుట వేలాది మందితో 'ఫీజు పోరు దీక్ష' చేపడతామని ఆయన హెచ్చరించారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ దీక్షకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఐదు సంవత్సరాల నుంచి ఫీజుల రీయంబర్స్‌మెంట్ చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతున్నదని ఆరోపించారు. మాజీ సిఎం కెసిఆర్ ఐదు లక్షల కోట్లు, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 3 లక్షల కోట్లు అప్పులు తెచ్చారని, మూసీ సుందరీకరణ కోసం, గాంధీ విగ్రహం కోసం, కాంట్రాక్టర్లకు వేల కోట్లు ఖర్చు చేస్తున్నారని, కనీసం విద్యార్థులకు ఏడున్నరవేల కోట్ల ఫీజుల బకాయిలు చెల్లించలేకపోతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి కేటాయించిన నిధులన్నింటిపైన ఒక శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజుల చెల్లింపులు లేక గత ఐదు సంవత్సరాల నుంచి 22 లక్షల మంది విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఫీజుల బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిసి నేతలు కుందారం గణేషాచారి, మహేష్‌యాదవ్, కుల్కచర్ల శ్రీనివాస్, విక్రమ్‌గౌడ్, తారకేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల పట్ల తల్లిదండ్రులు తస్మాత్ జాగ్రత్త

-అనుమతిలేని పాఠశాలలపై చర్యలు తప్పవు

-ఎంఈఓ శంకర్ రాథోడ్ హెచ్చరిక

అత్తాపూర్ మార్చి 10, ప్రభాతవార్త :

సరైన అనుమతులు లేకుండా తప్పుదుదారిన ప్రైవేట్ పాఠశాలలను నడుపుతున్న యాజమాన్యాల పట్ల తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని అనుమతి లేని పాఠశాలలపై కఠిన చర్యలు తప్పవని ఎంఈఓ శంకర్ రాథోడ్ హెచ్చరించారు. మంగళవారం ఎంఈఓ శంకర్ రాథోడ్ ఓ ప్రకటనలో మాట్లాడుతూ... రాజేంద్రనగర్ మండల పరిధిలో కొన్ని ప్రైవేట్ పాఠశాలలు సరైన అనుమతులు లేకుండా తప్పుడు ప్రచారం ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులను తప్పుదారి పట్టిస్తూ విద్యాసంస్థలను నిర్వహిస్తున్నట్లు తమ దృష్టికి రావడం జరిగిందని ప్రత్యేకంగా రిసొనాన్స్ ,శ్రీవిద్య, ఫైన్ ఇస్లామిక్, ఇన్‌సైట్ ఇంటర్‌నేషనల్ అనే పాఠశాలలు సరైన ప్రభుత్వ అనుమతులు లేకుండా లేదా తప్పుడు సమాచారం ఇచ్చి ప్రవేశాలు తీసుకుంటున్నట్లు గుర్తించడం జరిగిందని కొన్ని పాఠశాలలు తమ పాఠశాల సిబిఎస్ఈ బోర్డుకు అనుబంధం ఉందని లేదా సిబిఎస్ఈ గురుకులం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులను తప్పుదారి పట్టిస్తున్నారని ఆయా పాఠశాలలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాజేంద్రనగర్ మండలంలో ప్రస్తుతం 12 పాఠశాలలకే మాత్రమే సిబిఎస్ఈ అనుమతి ఉందని మిగిలిన పాఠశాలలు మొత్తం స్టేట్ సెలబస్ ప్రకారం మాత్రమే నడుస్తున్నాయని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను అనధికార పాఠశాలల్లో చేర్చకూడదని విజ్ఞప్తి చేశారు. పిల్లల భవిష్యత్తు దృష్ట్యా ప్రభుత్వం అనుమతి పొందిన పాఠశాలలో మాత్రమే ప్రవేశాలు చేయించాలని సూచించారు. విద్యాశాఖకు సహకరించి ,సరైన అనుమతులు లేని పాఠశాలలపై సమాచారం అందించాలని పేర్కొన్నారు.

ఆ ప్రాంతాలను లాలాగూడ పరిధిలోకి మార్చరాదు

సైఫాబాద్, మార్చి 10 ప్రభాతవార్త తుకారంగేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్నో సంవత్సరాలుగా ఉన్న పలు ప్రాంతాల సరిహద్దులను లాలాగూడ పోలీస్ స్టేషన్‌కు లింక్ చేయరాదని అడ్డగుట్ట డివిజన్ అఖిల పక్ష కమిటి నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో వారం రోజుల పాటు తుకారంగేట్ పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ విషయంపై గతంలో సిపికి వినతి పత్రాన్ని అందజేస్తే సమస్యను పరిష్కారిస్తామని హామీ ఇచ్చారని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. అయినప్పటికి రాష్ట్ర డిజిపి కూడా వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందన్నారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అఖిల పక్ష నాయకులు వి. నర్సింగ్‌రావు, ఆర్.మల్లేష్, శ్రీరాంనాయక్, గంగారామ్, చందర్ తదితరులు మాట్లాడుతూ 1977 నుంచి తుకారాం గేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎన్నో ప్రాంతాలు ఉన్నాయని, వాటిని ఇటీవల లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోకి మార్చడం వల్ల స్థానికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని విచార ం వ్యక్తం చేశారు. లాలాగూడ పోలీస్ స్టేషన్‌కు స్థానికులు వెళ్ళాలంటే 3, 4 కిలో మీటర్లు దూరం ఉంటుందని, దీంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. ఏలాంటి పరిస్థితుల్లో సరిహద్దులను మార్చరాదని వారు డిమాండ్ చేశారు.

జంగమ్మెట్ సర్కిల్లో పర్యటించిన జెడ్సీ మంద మకరంద్

పారిశుధ్య కార్మికులకు సూచనలు చేస్తున్న రాజేంద్రనగర్ జెడ్సీ మంద మకరంద్, చిత్రంలో డీసీ నాగమణి, అధికారులు

చాంద్రాయణగుట్ట, మార్చి10, ప్రభాతవార్త : ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహానగర పాలక సంస్థ రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ మంద మకరంద్ మంగళవారం జంగమ్మెట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎ.నాగమణి, అధికారులతో కలిసి పలు ప్రాంతాలలో పర్యటించి పారిశుధ్య నిర్వాహణ, జీవిపి పాయింట్లు, స్వచ్ఛ ఆటోలు, మసీదులను పరిశీలించారు. రియాసత్‌నగర్, రక్షాపురం, నర్కి పూల్‌బాగ్ తదితర ప్రాంతాలలో పర్యటించిన జెడ్సీ ఆయా ప్రాంతాలలో పారిశుధ్య కార్మికులతో పారిశుధ్య నిర్వాహణపై ఆరా తీశారు. ఇంటింటి నుండి స్వచ్ఛ ఆటోలలో చెత్త సేకరణ, జీవీపీ పాయింట్ల తొలగింపుపై దృష్టి సారించాలని డిప్యూటీ కమిషనర్ నాగమణి, డీఈఈ సన్నీలకు సూచించారు. రంజాన్ మాసం సందర్భంగా మసీదుల వద్ద పారిశుధ్య నిర్వాహణను ప్రతి రోజు పరిశీలించాలని ఆదేశించారు. జెడ్సీ వెంట డీసీ ఎ.నాగమణి, డీఈఈ సన్నీ, ఎఈఈ చైతన్య, సానిటరీ ఇన్‌స్పెక్టర్ హమీద్ తదితరులున్నారు.

చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అడుగు జాడల్లో నడవాలి

సావిత్రి బాయి పూలే అవార్డులను అందుకున్న వారితో కమీషన్ సభ్యురాలు బాలలక్ష్మి, కేంద్ర మాజీ ఎఫ్.సి.ఐ బోర్డు సభ్యులు నిశాన్ని చందర్‌లు

గోషామహల్, మార్చి 10 ప్రభాతవార్త:

చిన్నవయస్సు నుంచే దైర్య సాహసాలు ప్రదర్శించి సావిత్రిబాయి పూలే భారత దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయుని సావిత్రి బాయిపూలే అని తెలంగాణ వెనుక బడిన తరగతుల కమీషన్ సభ్యులు బాల లక్ష్మి పేర్కొన్నారు. తెలంగాణ మహాత్మా జ్యోతిరావు పూలే యువమంచ్ ఆద్వర్యంలో సావిత్రి బాయి పూల్ 129వ వర్ధంతిన్ని హన్‌మాన్‌టేకిడి బిసిసి భవన్‌లో నిర్వహించా రు. ముందుగా సావిత్రిపూల్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పిం చారు. ప్రభుత్వ ఉపాధ్యాయులకు, అంగన్‌వాడి టీచర్, పొదుపు సంఘంఅధ్యక్షురాలుకు అవార్డులను అందచేశారు. విద్యార్థులకు సావిత్రిబాయిపూలే ఖేల్‌రత్నఅవార్డును అందచే శారు. ఈకార్యక్రమంలో మహాత్మాజ్యోతిరావుపూలే యువమంచ్ అధ్యక్షులు కె.ఎం. గురుచరణ్, ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌రాజ్, అధికార ప్రతినిధి ఎం.ప్రభాకర్, యువజన రాష్ట్ర అధ్యక్షులు పి.మహేందర్, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మాణిక్‌రావు, దళితసేనా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు మల్లపార్వతి, విద్యార్థి నాయకుడు కె.ఎం.అభిషేక్ రోహన్ ప్రీత్, బండారి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజలకు తెలియజేయడం ఏమనగా, శ్రీమతి డి ఉమామహేశ్వరి, W/o లేట్ డి.వి.నరహరి రావు, సరూర్ నగర్ నివాసి, రిలీజ్ డీడ్ డాక్యుమెంట్ నంబర్: 3187/2020, ద్వారా పొందినటువంటి నివాస గృహం ఇ.నం. 11-14-100, సర్వే నం 11, హరిపురి కాలనీ, సరూర్ నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, GHMC ఎల్ బి నగర్ సర్కిల్ పరిధిలో గల 122 చ" గజములలో నిర్మించిన RCC రూఫ్ ఏరియా 590 చ" అడుగులలో నిర్మాణము కలిగిన ఇంటి మీద SBI నాగోల్ బ్రాంచి (11079) నందు రుణం పొందదానికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ ఆస్తికి సంబంధించి 11/02/1998 న SRO హైదరాబాదు ఈస్ట్‌లో శ్రీమతి రతన్ బాయ్ (తన GPA హోల్డర్ శ్రీమతి కే శోభా రాణి ద్వారా) మరియు శ్రీ నంద నందన్ రెడ్డి మధ్య జరిగిన లావాదేవీ ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నం:391/1998 మిస్ అయింది. పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ పత్రం ఉన్న ఏ వ్యక్తి అయినా ప్రచురణ తేదీ నుండి 7 రోజులలోపు సంప్రదించవచ్చు, లేకుంటే ఎటువంటి క్లెయిమ్‌లు లేదా అభ్యంతరాలు లేవని పరిగణనలోకి తీసుకుని రుణ లావాదేవీని కొనసాగించడం జరుగుతుంది.

SCHEDULE OF PROPERTY

ఇంటి నం: 11-14-100 (PTIN: 1031101356) 122 చ" గజములలో నిర్మాణ వైశాల్యము 590 చ" అడుగులు. సర్వే నం 11, హరిపురి కాలనీ, సరూర్ నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, GHMC ఎల్ బి నగర్ సర్కిల్ పరిధిలో హద్దులు: ఉత్తరం: ప్లాట్ నం 48, దక్షి ణం : ప్లాట్ నం 50, తూర్పు: ప్లాట్ నం 40, పడమర: 30 ఫీట్ వెడల్పు రోడ్.

SD/- డి వి ఎల్ రాఘవేంద్ర రావ్, అడ్వకేట్, TS/2146/2025, 9030088909

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండర్ ప్రకటన

నిట్ నెం. 15/EE-II/Cir-43/SBZ/GHMC/2025-26, తేది: 10.03.2026

పనిపేరు : 1) GHMC, SBZ, సికింద్రాబాద్, తార్నాక, సర్కిల్-43లో వివిధ వార్డ్‌లలో పాడైన BT స్ట్రెచ్‌ల యొక్క రీ కార్పెటింగ్ కొరకు ప్రతిపాదనలు (2వ పిలుపు). అంచనా మొత్తం (లక్షలలో): 40.00, బిడ్ సీక్వెన్సు ప్రారంభ/చివరి తేదీలు, సమయం: 11.03.2026 మ.2.00గం. వద్ద నుండి 14.03.2026 మ.2.00గం. వరకు. అధికారి పేరు మరియు చిరునామా: సెల్ నెం.: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-II, సర్కిల్-43, తార్నాక, GHMC, సికింద్రాబాద్ జోన్, సెల్ నం: 9704405076. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ https://www.tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.

సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-II, సర్కిల్-43, తార్నాక, సికింద్రాబాద్ జోన్, GHMC.

DIPR.NO. 16773-PP/CL/ADVT/1/2025-26 తేదీ: 10.03.2026

IN THE COURT OF XI JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT, AT: SECUNDERABAD
O.S.NO. 127 OF 2026

Between:
D. Latha and others ...Plaintiffs

AND

The Tahasildar, Tirumalagiri Mandal & others ...Defendants

To,
ALL CONCERNED

Whereas the plaintiffs have filed the above suit for Declaration declaring that the plaintiffs are the Legal Heirs and successors of Late Sri. D. NAGENDER YADAV, who died intestate on 09.11.2023. Against you and others and said suit stands posted to **06-05-2026** for the claims/objections. Hence if any person or persons having any claims/objections, they may appear before the above Hon'ble Court on **06-05-2026 at 10.30am,** either in person or through an Advocate. Failing which the matters will be decided basing on the documents available on record.

(BY COURT ORDER)

Council for Plaintiffs
P .SANDEEP KUMAR, ADVOCATE,
Flat no.202, Plot No.148, Sree Nilyam,Trimoorty Colony, Mahendra Hills Secunderabad, Hyderabad.
Cell No:-8686858249

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, CUM – JUDICIAL MAGISTRATE OF FIRST CLASS: MEDCHAL-MALKAJGIRI DISTRICT AT KUSHAIGUDA MALKAJGIRI
O.S.NO. 168 OF 2026

Between:
Kheli Bai and others ... **Plaintiffs**

AND

The Tahsildar, Keesara Mandal and others ... **Defendants**

To
1. The Tahsildar, Keesara Mandal, Keesara, Medchal-Malkajgiri District, Telangana – 501301.
2. All Concerned.

It is hereby informed that the plaintiffs above named have filed O.S.No. 168 of 2026 declaring them i.e., 1. Kheli Bai 2. Kamala Bai 3. Madhuram Choyal 4. Nemi Chand Choyal & 5. Ramudevi as the legal heirs of Late U. Lalchand @ Lalchandji who expired on 24.07.2020 and his death is registered on 05.09.2020 vide Registration No. 807 and for other reliefs.

Any person or persons, having any objection may cause their appearance before the Hon'ble Principal Junior Civil Judge Cum Judicial Magistrate of First Class: Medchal Malkajgiri District At: Kushaiguda Malkajgiri on 30.03.2026 at 10.30 a.m. failing which the Hon'ble Court may pass appropriate orders.

G. RAMAKRISHNA REDDY
Advocate
H. No. 30-259, Street No.4, Indusvalley Gandhamguda, Near Sun City, Hyderabad -5000

IN THE COURT OF THE HON'BLE CHIEF CIVIL JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD
O.S. No.98 of 2026

Between:
1) Gurram Raghupathi Reddy, S/o. Late Gurram Srinivas Reddy Aged about 54 years, Occ: Business.
2) Gurram Srikanth Reddy, S/o. Late Gurram Srinivas Reddy Aged about 49 years, Occ: Business, Both are R/o. H.No.17-1-382/B/74, Bhanu Nagar, Saidabad, Hyderabad, T.G.
3) Malgari Sujatha Reddy, D/o. Late Gurram Srinivas Reddy, W/o. M.Laxmi Kanth Reddy, Aged about 52 years, Occ: Household, R/o. Flat 208, The Nest Apartments, Block-B1, Sri Laxmi Nagar Colony, Manikonda K.V Ranga Reddy District, T.G. ...Plaintiffs

AND

1) Tahsildar, Saidabad Mandal, Hyderabad District, T.G.
2) Sub-Registrar Registration Office Azampura, Hyderabad, T.G.
3) All Concerned ...Defendants

To
All Concerned ...Defendant No.3

Please take notice that the above named Plaintiffs has filed the above suit for declaration of the legal heirs and succeeded to the schedule of property of the deceased by named Gurram Hemalatha alias G.Hemalatha W/o. Late Gurram Srinivas Reddy the above suit is posted on 07.04.2026 at 10.30 AM in the above mentioned court, you have to appear in person or through an advocate on that day, otherwise you will be set exparte.

SCHEDULE OF PROPERTY

All that the House Bearing No.17-1-382/B/74 on Plot No.74, Forming Part of Survey No.115, consisting of Ground, First & Second Floors, admeasuring 267.00 Square Yards or equivalent to 223.23 Square Meters, plinth area each floor 1336.3 Square Feet, Situated at Banu Nagar, Saidabad, Hyderabad and bounded by: **North** :: 30 Feet Wide Road. **South** :: Neighbour's House on Plot NO.69. **East** :: Neighbour's House on Plot No.73. **West** :: Neighbour's House on Plot NO.75.

(By the order of the court)

Sd/- T.ALI MIRZA
D.ISMAIL
Advocates
#22-8-362, Darulshifa, Hyderabad, T.S.
Cell No.9849097653

ఆర్కేనగర్‌లో ప్రభుత్వ పాఠశాల నిర్మించాలి

కార్యక్రమంలో మాట్లాడుతున్న హరిసింగ్ నాయక్

హయత్ నగర్, మార్చి 10 ప్రభాతవార్త : ఆర్కేనగర్ లో ప్రభుత్వ పాఠశాల లేకపోవటం దారుణమని అన్ని సౌకర్యాల తో ప్రభుత్వ పాఠశాల నిర్మించాలని సీపీఐ అబ్దుల్లా పూర్ మెట్ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్ డిమాండ్ చేశారు. ఆర్కేనగర్లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం అయన మాట్లాడుతూ... ఆర్కేనగర్ ఏర్పడి ఇరవై ఏళ్ళు అవుతున్నా స్థానికంగా పాఠశాల లేకపోవడంతో చిన్న పిల్లలు బస్సులు, ఆటోల ద్వారా తట్టి అన్నారం, నాగోల్ కి వెళ్ళటం ఇబ్బంది కరంగా ఉందన్నారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో పెద్దఅంబర్ పేట 52వ డివిజన్ లో సిపిఐ అభ్యర్థిని గెలిపించి ఆర్కేనగర్ తో పాటు ఇతర వెనకబడిన ప్రాంతాల అభివృద్ధికి సహజరించాలని పిలుపునిచ్చారు. రావినారాయణ రెడ్డి భూ పోరాట కేంద్రం ఫెజ్3 లో ఇండ్లు లేని నిరుపేదలకి ప్రభుత్వమే పక్కా ఇండ్లు నిర్మించి ఇచ్చేంత వరకు పోరాటం కొనసాగుతుందని అన్నారు. కార్య క్రమంలో పార్టీ ఆర్కెనగర్ శాఖ కార్యదర్శి భైరగోని రాజు గౌడ్, నాయకులు గణేష్, కారంపొడి నర్సింహా, ఉప్పలయ్య, కనకయ్య, మల్లేష్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి : మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్

ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తున్న కృష్ణవేణి విద్యాసంస్థల ఎండి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ ప్రియాంక సింగ్ తదితరులు

మలక్ పేట, మార్చి 10, ప్రభాతవార్త: విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కృష్ణవేణి విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ ప్రియాసింగ్ లు పేర్కొన్నారు. ముసారాంబాగ్ ఈస్ట్ ప్రశాంత్ నగర్ కాలనీలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ఇటీవల నగరంలో జరిగిన ఒలంపియాడ్ క్వెస్ట్ టాలెంట్ సర్చ్ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పురస్కారాలు, ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ మేరకు మంగళవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలోరాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన పాఠశాలకు చెందిన ఇ.మేఘన (7వ తరగతి),ఆంగ్ల విభాగంలో పి.రాహుల్ కుమార్ (1వ తరగతి),జనరల్ నాలెడ్జ్ విభాగంలో ఎం.అభినవ్ (3వ తరగతి) విజయం సాధించడంతో విద్యాసంస్థల ఎండీ శ్రీనివాస్, ప్రిన్సిపల్ ప్రియాంకసింగ్ లు విద్యార్థులను సత్కరించి అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదని పేర్కొన్నారు. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు అన్ని అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. విద్యార్థులు పట్టుదల, అంకుటీత దీక్షతో తమ లక్ష్యసాధన కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌పివి వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమం ప్రారంభం

మలక్ పేట్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్ పివి వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల ,చిత్రంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ త్రిలోక్ శ్యాం, సిబ్బంది కరుణాకర్ తదితరులు.

మలక్ పేట, మార్చి 10,ప్రభాతవార్త: బాలికలు సర్వేకల్ క్యాన్సర్ బారిన పడకుండా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న హెచ్ పివి వ్యాక్సిన్ ను 14 సంవత్సరాల వయసు గల బాలికలందరూ వేసుకోవాలని మలక్ పేట్ నియోజకవర్గం ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. మలక్ పేట ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన హెచ్ పీవీ వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బలాల ముఖ్యఅతిథిగా హాజరై ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ త్రిలోక్ శ్యాం తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలాల మాట్లాడుతూ మార్కెట్లో సుమారు రూ. 4వేల విలువగల హెచ్ పివి వ్యాక్సిన్ ను కేంద్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందని, ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. బాలికల ఆరోగ్య సంరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు

మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి : ఇన్‌స్పెక్టర్ బ్రహ్మ మురారి

మహిళా ఎస్ ఐ, సిబ్బంది ని సన్మానిస్తున్న చాదర్ ఘాట్ ఇన్ స్పెక్టర్ బ్రహ్మ మురారి తదితరులు

మలక్ పేట, మార్చి 10, ప్రభాతవార్త: మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని చాదర్ ఘాట్ ఇన్ స్పెక్టర్ బ్రహ్మ మురారి పేర్కొన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని చాదర్ ఘాట్ ఇన్ స్పెక్టర్ బ్రహ్మ మురారి ఆధ్వర్యంలో చాదర్ ఘాట్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న మహిళా ఎస్సై, మహిళా సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించి, బహుమతులను అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇన్ స్పెక్టర్ బ్రహ్మ మురారి మాట్లాడుతూ మహిళలు ఆత్మవిశ్వాసంతో అన్ని రంగాలలో రాణించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ఎలా కృష్ణ, సురేష్ రెడ్డి, భరత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కొండా సురేఖకు ఆధ్యాత్మిక గ్రంథాల అందజేత



మంత్రి కొండా సురేఖకు ఆధ్యాత్మిక గ్రంథాలను అందజేస్తున్న పీఠాధిపతి గోపాలకృష్ణానంద స్వామీజీ

సరూర్‌నగర్, మార్చి 10 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు మీర్‌పేట్ ప్రశాంతిహిల్స్‌లో శ్రీ ద్వారకామాయి సాయిబాబా పీఠాధిపతి గోపాలకృష్ణానంద స్వామీజీ ఆధ్యాత్మిక గ్రంథాలను అందజేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ కార్యదర్శి జానకి ఆర్ కొండపి, గరికపాటి రామమూర్తి, లలిత్ సాయికుమార్ తదితరులతో మంత్రిని కలిసిన పీఠాధిపతి ఆమెను సన్మానించి ఆశీర్వచనం చేశారు. అనంతరం త్వరలో ఏర్పాటు చేసే ఆధ్యాత్మిక పుస్తకావిష్కరణ కార్యక్రమానికి హాజరుకావాలని కోరుతూ ఆధ్యాత్మిక గ్రంథాలను అందజేశారు.

అధికారులు, సిబ్బంది కొరత

-సర్కిల్ కార్యాలయంలో గందరగోళం
-అధికారుల మధ్య సమన్వయ లోపం
-పరిష్కారానికి నోచుకోని సమస్యలు

సర్కిల్ కార్యాలయం

ఎల్.బి.నగర్, మార్చి 10 ప్రభాతవార్త: అధికారుల మధ్య సమన్వయ లోపం కారణంగా సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎల్బీనగర్, హయత్‌నగర్, సరూర్‌నగర్, నాగోల్ సర్కిల్ పరిధిలో అధికారుల సమన్వయ లోపం కారణంగా ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. నాలుగు సర్కిళ్ల పరిధిలో అవసరమైన అధికారులు, సిబ్బంది లేకపోవడంతో ప్రజాసమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. సర్కిళ్లను, డివిజన్లను పెంచారే తప్ప అందుకు అవసరమైన అధికారులను, సిబ్బందిని ఏర్పాటు చేయకపోవడంతో సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారింది. నాలుగు సర్కిళ్లకు ముగ్గురు మాత్రమే డిప్యూటీ కమిషనర్లు ఉన్నారు. టౌన్‌ప్లానింగ్ ఏసీపీలు ఇద్దరు మాత్రమే ఉన్నారు, టౌన్‌ప్లానింగ్ సూపర్వైజర్ల జాడే లేదు. రెవెన్యూ ఇతర విభాగాలలో కూడా అధికారులు సిబ్బంది కొరత కొట్టొచ్చినట్లుగా కనబడుతోంది. అనేక సమస్యలపై ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ప్రజావాణి కార్యక్రమంలో సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ప్రజావాణి కార్యక్రమంలో కూడా ప్రజలు పాల్గొనడం లేదు. వీటన్నిటిని చూస్తుంటే అధికారుల పనితీరు ఎలా ఉందో బట్టబయలు అవుతోంది. సమస్యలు పరిష్కరించాలని ఎన్నిసార్లు అధికారుల కార్యాలయాల చుట్టూ తిరిగిన పట్టించుకోవడంలేదని ఇటీవల పదవీకాలం పూర్తయిన మాజీ కార్పొరేటర్లు కూడా ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆందోళనకు దిగుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ విషయంపై దృష్టి సారించి ప్రజా సమస్యలను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

మల్కాజిగిరి డిగ్రీ కళాశాలలో తెలుగు-ఇంగ్లీషు విస్తృతోపన్యాసాలు

నేరెడ్ మెట్, మార్చి 10,ప్రభాతవార్త : మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల విద్యా ప్రగతిని దృష్టిలో ఉంచుకుని తెలుగు, ఇంగ్లీషు విభాగాల ఆధ్వర్యంలో ప్రత్యేక విస్తృతోపన్యాసాలు నిర్వహించారు. మంగళవారం మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల అధ్యయన నైపుణ్యాలను పెంపొందించే ఉద్దేశంతో తెలుగు, ఇంగ్లీషు విభాగాల ఆధ్వర్యంలో ప్రత్యేక విస్తృతోపన్యాసాలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డా. బండి రాజు తెలిపారు. ఇలాంటి విద్యాపరమైన కార్యక్రమాలు తరచుగా నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఇంగ్లీష్ పి. వెంకట లక్ష్మి విద్యార్థులకు పరీక్షలకు ఉపయోగపడే విధంగా ఇంగ్లీషు గ్రామర్ అంశాలను సరళంగా వివరించారు. వాక్య నిర్మాణం, కాలాలు (టెన్సెస్), వ్యాకరణ నియమాలను ఉదాహరణలతో వివరించి విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఇంగ్లీషు విభాగాధిపతి డా. బ్రిజేశ్ మాట్లాడుతూ ఆంగ్ల భాషలో పట్టు సాధించడానికి వ్యాకరణంపై స్పష్టమైన అవగాహన అవసరమని, నిరంతర సాధనతో పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని సూచించారు. అలాగే హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ తెలుగు డా. జి. వెంకట లక్ష్మి డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు పోతన భాగవతం నుంచి ప్రహ్లాద చరిత్రను సవివరంగా వివరించారు. ప్రహ్లాదుని భక్తి, ధైర్యం, ధర్మనిష్ఠ వంటి విలువలను ఉదాహరణలతో వివరిస్తూ సాహిత్యం మనుషుల్లో నైతిక విలువలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. తెలుగు విభాగాధిపతి పి. శైలజ మాట్లాడుతూ విద్యార్థులు తెలుగు సాహిత్యంలో ఉన్న విలువలను గ్రహించి వాటిని జీవితంలో ఆచరణలో పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా. ఎస్. రాజేశ్ కుమార్, డా. బి. శోభన్ బాబు, తులసి, శివరాణి, డా. లింగమూర్తి తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

చైల్డ్ వికాస్ పౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న చైల్డ్ వికాస్ పౌండేషన్ చైర్మన్ పుష్పారెడ్డి, బన్నాల గీత తదితరులు

ఉప్పల్, మార్చి 10 ప్రభాతవార్త : చైల్డ్ వికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ట్రస్టీ పుష్పారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బ్రాంచ్ మేనేజర్ రమేష్ దండు, టీమ్ లీడర్లు అలివేలు, ఎస్. మమత, కె. లక్ష్మి, పి.స్వప్న నాయకత్వం వహించారు. ముఖ్య అతిథిగా పుష్ప రెడ్డి మాట్లాడుతూ సమాజం పట్ల ఫౌండేషన్ యొక్క అంకితభావాన్ని కొనియాడారు. పేద పిల్లలకు ఆరోగ్యం, విద్య మరియు పోషకాహారం అత్యంత ప్రాధాన్యత అని పేర్కొన్నారు. మహిళా సాధికారత పట్ల సివిఎఫ్ యొక్క నిబద్ధతను కూడా ఆమె పునరుద్ఘాటించారు. విశిష్ట అతిథులుగా పాల్గొన్న మాజీ కార్పొరేటర్లు రజిత పరమేశ్వర్ రెడ్డి, గీత బన్నాల ప్రవీణ్, అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్యామల స్ఫూర్తిదాయకంగా మహిళలు సవాళ్లను అధిగమించడానికి ప్రోత్సహించే శక్తివంతమైన ప్రసంగం చేశారు, ఆమె సొంత పతకాలు మరియు సర్టిఫికెట్లను ప్రదర్శించారు. సుప్రీంకోర్టు న్యాయవాది డాక్టర్ ఆనంద గ్లోరీ, డాక్టర్ శ్యామల గారు (రచయిత, పరిశోధకురాలు మరియు సామాజిక కార్యకర్త). బి. సుజాత (శ్రద్ధ అనాథాశ్రమ వ్యవస్థాపకురాలు, వ్యాఖ్యాత మరియు కార్యకర్త) మాట్లాడుతూ మహిళలు ఏదైనా సాధించగలరని నిరూపించే తన ప్రయాణాన్ని పంచుకోవడం ద్వారా ప్రేక్షకులను ప్రేరేపించారు. ఎం. నాగలక్ష్మి కరస్పాండెంట్, గీతాంజలి జూనియర్ మరియు డిగ్రీ మహిళా కళాశాల ఫౌండేషన్ ఉచిత కోచింగ్ కార్యక్రమాన్ని పూర్తి చేసిన మహిళలకు టైలరింగ్ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ప్రతి రంగంలోనూ అభివృద్ధి కోసం కృషి చేయాలని వక్తలు సమిష్టిగా మహిళలను కోరారు. వేడుకను విజయవంతం చేసినందుకు రమేష్ దండు అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.

99 రోజుల కార్యాచరణ ప్రణాళికను నిర్లక్ష్యం చేస్తే చర్యలు : జోనల్ కమీషర్ చంద్రకళ

డివిజన్లలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న అధికారుల బృందం

సరూర్‌నగర్, మార్చి 10 ప్రభాతవార్త: ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాలను నిర్లక్ష్యం చేసే అధికారులపై చర్యలు తప్పవని శంషాబాద్ జోనల్ కమీషనర్ చంద్రకళ స్పష్టం చేశారు. మంగళవారం బడంగ్‌పేట్ సర్కిల్ కార్యాలయంలో ఆమె 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాలకు సంబంధించి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాలపై నిర్లక్ష్యం వహించే వారిని ఉపేక్షించేది లేదని అట్టి వారిపై చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు. డిప్యూటీ కమీషనర్ సరస్వతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రూప్-1 ట్రెయినీ ఆఫీసర్ సాయి శ్రీనివాస్,డిఇఇలు అభినయ్‌కుమార్, వెంకన్న, ఎఇఇలు గంగా ప్రసాద్, హరీష్, సౌమ్య, జోత్స్న, అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్లు శ్రీధర్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, ప్రవళిక, సామిక్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ కిరణ్‌కుమార్, ఎఎంఒహెచ్ డాక్టర్ ప్రవీణ్, యుబిడి (మేనేజర్) పోకల రావు, వెటర్నరీ డాక్టర్ రవిలతో పాటు సీనియర్ అసిస్టెంట్ వంకాయల యాదగిరి, జూనియర్ అసిస్టెంట్ నర్సింహలతో పాటు వార్డు ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు. అంతకు ముందు జోనల్ కమీషర్ చంద్రకళ, డిసి సరస్వతి, గ్రూప్-1 ట్రెయినీ ఆఫీసర్ సాయి శ్రీనివాస్ తదితరులతో కూడిన అధికారుల బృందం డివిజన్లలో పర్యటించింది.

కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు అవినీతి ప్రభుత్వాలు : శంకర్‌రెడ్డి



మాట్లాడుతున్న బిజెపి సీనియర్ నేత కొలన్ శంకర్‌రెడ్డి

సరూర్‌నగర్, మార్చి 10 ప్రభాతవార్త: నాడు కాళేశ్వరం ప్రాజెక్టును బిఆర్ఎస్ ప్రభుత్వం ఎటిఎంగా మార్చుకుంటే నేడు మూసీ ప్రక్షాళన ప్రాజెక్ట్ పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం ఎటిఎంగా మార్చుకునే ప్రయత్నం చేస్తున్నదని రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకుడు, సింగిల్ విండో మాజీ ఛైర్మన్ కొలను శంకర్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్, కాంగ్రెస్‌లు అవినీతికి పాల్పడేవనని అన్నా రు. మూసీ ప్రక్షాళన పేరుతో కాంగ్రెస్ భారీ అవినీతి చేస్తున్నదని ఆయన తెలిపారు. డీలిమిటేషన్ చేసిన గ్రేటర్ హైదరాబాద్‌ను మూడు కార్పొరేషన్లు చేయడం వల్ల రంగారెడ్డి జిల్లా పేరు ప్రశ్నార్థకంగా మారిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆరు గ్యారంటీలను అమలు చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టికి మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నదని ఆయన ఆరోపించారు. ఇందిరమ్మ, సోనియమ్మ రాజ్యాలన్న సిఎం రేవంత్‌రెడ్డి నేడు రాహుల్ భజన చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అవినీతిపై బిజెపి పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

బిజెపిలోకి భారీగా వలసలు : ధీరజ్



రాఘవేంద్రకు బిజెపి కండువా కప్పుతున్న ధీరజ్‌రెడ్డి

ఎల్.బి.నగర్, మార్చి 8 ప్రభాతవార్త: బిజెపి పార్టీలోకి భారీగా వలసలు వస్తున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వీరన్న గారి ధీరేజ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆర్కెపురం డివిజన్ బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధీరజ్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు బిజెపిలో చేరారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చౌకి సుమన్, రాజగోపాల్, చిన్న(మురళి) పార్టీలో చేరగా మరో నాయకుడు రాఘవేంద్రముదిరాజ్ కూడా బిజెపిలో చేరగా ధీరజ్‌రెడ్డి ఆయనకు పార్టీ కండువా కప్పి బిజెపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్కెపురం డివిజన్ పరిధిలో రాధాధీరజ్‌రెడ్డి కార్పొరేటర్‌గా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలో దేశంలో జరుగుతున్న అభివృద్ధి, భారతదేశ పరిరక్షణలో మోడీ చూపుతున్న చొరవను దృష్టిలో పెట్టుకొని పెద్దఎత్తున బిజెపిలో చేరికలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఫిట్ల ఉపేందర్‌రెడ్డి, పోల్కం ప్రశాంత్‌ముదిరాజ్, శ్యామ్, కొట్టం వెంకటేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో హనుమాన్ బ్రహ్మోత్సవాలు

భాస్కర్‌రెడ్డిని సన్మానిస్తున్న రమేష్‌నేత

ఎల్.బి.నగర్, మార్చి 10 ప్రభాతవార్త: ఆర్కెపురం డివిజన్ శ్రీరామకృష్ణాపురంలోని శ్రీప్రసన్నాంజనేయస్వామివారి దేవాలయం 52వ వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా జరుగుతున్న వేడుకలలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టిపిసిసి సభ్యుడు దేప భాస్కర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం చైర్మన్ తలాటి రమేష్‌నేత ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, రామకృష్ణపురం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు పున్న గణేష్‌నేత, బండి మధు, ఖిల్లా మైసమ్మ దేవాలయం చైర్మన్ సురేష్, ఈఓ ఉమారాణి, రాష్ట్ర బీసీ నాయకులు గట్ల రవీంద్ర, నాయకులు బొడ్డుపల్లి మహేందర్, యాదవరెడ్డి, అల్లేటి కిరణ్, రామకృష్ణ గౌడ్, భూపాల్‌రెడ్డి, జగన్నాథం, ప్రధాన అర్చకులు శ్రీనివాస్‌శర్మ, కమిటీ సభ్యులు విజయలక్ష్మి, శ్రీమన్నారాయణ, సాయి, శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ హనుమాన్ మందిరం నిర్మాణ పనులు పరిశీలన

దేవాలయ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న భక్త కమిటీ అధ్యక్షుడు కొత్తకాపు రవీందర్‌రెడ్డి, ఇఓ జయంతి

సైదాబాద్, మార్చి 10 ప్రభాతవార్త: సైదాబాద్‌లో పునర్నిర్మాణం చేపడుతున్న శ్రీ హనుమాన్ మందిరం నిర్మాణ పనులను మంగళవారం దేవాలయ భక్త కమిటీ అధ్యక్షుడు కొత్తకాపు రవీందర్‌రెడ్డి, దేవాలయం కార్యనిర్వాహణాధికారి జయంతిలు స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్జీ, మాజీ కార్పొరేటర్ కూసూరు సహదేవ్ యాదవ్, జైపాల్ రెడ్డి, మల్లేష్, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాబోయే పండుగల ఏర్పాట్లపై సమావేశం

సమావేశం నిర్వహిస్తున్న చైర్మన్ సత్యనారాయణరెడ్డి, ఇఓ లావణ్య

సైదాబాద్, మార్చి 10 ప్రభాతవార్త: రాబోయే ఉగాది, శ్రీరామనవమి, హనుమజ్జయంతి పండుగలను పురస్కరించుకుని కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం కార్యనిర్వాహణాధికారి లావణ్య, పాలక మండలి చైర్మన్ సత్యనారాయణ రెడ్డిలు మంగళవారం ధర్మకర్తలు, అర్చకులు, సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఉగాది నాడు పంచాంగ శ్రవణము, చండీ హోమము, శ్రీరామ నవమి రోజున శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణము, శ్రీ హనుమజ్జయంతి రోజు మన్యుసూక్త సహిత హనుమత్ హోమము, ప్రత్యేక అభిషేకములు ఉంటాయి. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయడం, త్రాగునీరు, మజ్జిగ, ప్రసాదాలు అందించడానికి తగిన ఏర్పాట్లు చేయడంపై సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు ఎనుముల రవీందర్‌రెడ్డి, దిండు ప్రవీణ్‌గౌడ్, తోకటి కిరణ్ కుమార్, సింగంశెట్టి శ్రీనివాస్, జనుంపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, నారాయణ దుర్గారెడ్డి, కుకునూరి గోపాల్‌రెడ్డి, కె.కవిత, ఒరుగంటి నరేష్, కొండ్ర సంతోష్ కుమార్, బండిగారి శ్రీనివాస్‌గౌడ్, ఎం.రాజేశ్వరి, దేవాలయ అర్చకులు శంకర్ శర్మ, అంబాప్రసాద్, సంతోష్ కుమార్, అనంతరామశర్మ, ప్రసాద్, వేణు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన మాజీ కార్పొరేటర్



నేరెడ్ మెట్, మార్చి 10,ప్రభాతవార్త : మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డిను మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి మర్యాద పూర్వకంగా కలిసి పలు అభివృద్ధి పనులపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంతోషిమా గుడి నుండి నల్ల పోచమ్మ గుడి వరకు (దీనదయాళ్ నగర్ రహదారి) సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.134 లక్షల బడ్జెట్‌తో ప్రతిపాదనను సమర్పించారు. ఈ ప్రతిపాదనకు గతంలో జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ ఆమోదం తెలిపినట్టు పేర్కొన్నారు. అలాగే సూర్యనగర్ నాలాను ఎస్ఎన్‌డీపీ పథకం కింద అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని, బండచెరువులో గుర్రపు డెక్కను తొలగించి దోమల బెడదను తగ్గించేందుకు సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కూడా ప్రతిపాదనలు అందజేశారు. ఈ ప్రతిపాదనలపై మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు క్యానం రాజ్యలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు గడప నర్సింగ్ రావు, మంగేష్ కుమార్, ఓం ప్రకాష్ పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళులు

సావిత్రిబాయి పూలే విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు

హుడాకాంప్లెక్స్,10 మార్చి, ప్రభాతవార్త : సావిత్రి బాయి పూలే 129వ వర్ధంతిని పురస్కరించుకుని సావిత్రి బాయి పూలే ఉమెన్స్ వెల్ఫేర్ అర్గనైజేషన్ అధ్యక్షురాలు యాంద్ర కల్పన లోకేశ్వర్‌రావు అధ్వర్యంలో సరూర్‌నగర్ డివిజన్ పరిధిలోని జింకలబావి కాలనీలో గల అమే విగ్రహం వద్ద జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు అమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో తాజా మాజీ కార్పొరేటర్ అకుల శ్రీవాణి , బేర బాలకిషన్, కబీర్‌దాస్‌గౌడ్, నల్లెంకి ధన్‌రాజ్ గౌడ్, రమేష్‌బాబు, పాండురంగాచారి, బబ్బూరి అనంద్‌గౌడ్, కాలనీ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే చేసిన సేవలను కొనియాడారు.

పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ

నేరేడ్‌మెట్, మార్చి 10,ప్రభాతవార్త : మోలాలి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మంగళవారం పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులకు ఎంఎస్ఎస్ఓ (మైనంపల్లి సోషల్ సర్వీసెస్ ఆర్గనైజేషన్) ఆధ్వర్యంలో పెన్నులు, పెన్సిళ్లు, ఎగ్జామ్ ప్యాడ్లు పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాలు, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ సూచనల మేరకు మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆశలను నెరవేర్చాలని సూచించారు. స్టేషనరీ అందించడంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బి బ్లాక్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీకే శ్రీనివాస్, సీనియర్ నాయకులు జి. శ్రీనివాస్ యాదవ్, కపిల్, వినోద్ యాదవ్, యువజన కాంగ్రెస్ నాయకుడు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం కుటుంబాలకు ఉపహారాల పంపిణీ

రంజాన్ ఉపహారం డబ్బాలను అందజేస్తున్న నగర మాజీ డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

తార్నాక, మార్చి 10 ప్రభాతవార్త : రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని గ్రేటర్ హైదరాబాద్ మాజీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం కుటుంబాలకు మంగళవారం తార్నాక డివిజన్‌లో రంజాన్ ఉపహారాలను పంపిణీ చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిధిలోని ఓల్డ్ డైరీ ఫారం ప్రాంతంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పేద ముస్లిం కుటుంబాలకు ఆహార సరుకులు, పండ్లు మరియు ఇతర అవసరమైన వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రమజాన్ మాసం త్యాగం, సేవా భావం, సహనానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. పండుగల సందర్భంగా అవసరమైన వారికి సహాయం అందించడం ద్వారా సామాజిక సామరస్యాన్ని మరింత బలపరచవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రాంతీయ ప్రజలు పాల్గొన్నారు.

తార్నాకలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

మహిళాదినోత్సవం సందర్భంగా నాగమల్లేశ్వరీని సన్మానిస్తున్న మహిళలు

తార్నాక, మార్చి 10 ప్రభాతవార్త : తార్నాకలోని మర్రి కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్ లో తారక సేవా సమాఖ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మర్రి కృష్ణారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సహకరించింది. వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న ప్రముఖ మహిళలను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. సన్మానితులలో బండ కార్తిక రెడ్డి, మోతే శ్రీలత శోభన్ రెడ్డి, రూపా మాగంటి, ముట్టినేని శర్మిళ, కొల్లి మాధవి, కె. యమున, అనంత లక్ష్మి, ఎన్. లక్ష్మీ సమ్రాజ్యం, రమా మండవ, డా. గీత,నాగశ్రీ ఉన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ చాటుతూ సమాజ అభివృద్ధికి కీలకంగా నిలుస్తున్నారని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు. మన్నె నాగమల్లేశ్వరి, వారి మిత్ర బృందం సహకారంతో కార్యక్రమం ఘనంగా కొనసాగింది.

ఉప్పల్ భగాయత్ అభివృద్ధికి రూ.13 కోట్ల నిధులు : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

ఉప్పల్, మార్చి 10 ప్రభాతవార్త : ఉప్పల్ భగాయత్ అభివృద్ధికి రూ. 13 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఉప్పల్ భగాయత్‌కు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వచ్చామని, దీంతో ప్రభుత్వం స్పందించి నిధులు విడుదల చేసిందని తెలిపారు. ఈ నిధులతో రూ.3 కోట్ల 40 లక్షలతో ఆధునిక సదుపాయాలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం,రూ.9 కోట్ల 60 లక్షల వ్యయంతో సుమారు 10 కిలోమీటర్ల మేర బ్లాక్‌టాప్ రోడ్ల నిర్మాణ పనులు చేపడతారని తెలిపారు. హెచ్ఎండిఏ లేఔట్ పరిధిలోని రోడ్లపై చెత్త పేరుకుపోయి నివాసితులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, అసోసియేషన్ సభ్యుల విజ్ఞప్తి మేరకు 42 మంది పారిశుద్ధ్య కార్మికులను ప్రత్యేకంగా కేటాయించినట్లు తెలిపారు. భగాయత్‌లో రైతు బజార్ కోసం కేటాయించిన స్థలంలో కూరగాయల వ్యాపారం సక్రమంగా జరిగేలా అభివృద్ధి పనులు చేపట్టాలని, అలాగే సుమారు 8 ఎకరాల పార్కు స్థలానికి చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు, వీధిదీపాలు, పిల్లల కు సదుపాయాలు కల్పిస్తారని తెలిపారు.

వెంకట్‌రెడ్డినగర్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ ఎం.రజితరెడ్డి, అకారపు అరుణ్

రామంతాపూర్, మార్చి 10 ప్రభాతవార్త : రామంతాపూర్ వెంకట్‌రెడ్డి నగర్‌లో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అకారపు అరుణ్ పటేల్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ మందముల రజితరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మహిళలు స్వశక్తితో రాణించాలని, రాజకీయంగా, ఆర్థికంగా రాణించేందుకు తగు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ మాధవి, సీనియర్ కాంగ్రెస్ నేత బిల్లకంటి యాదయ్య,, రాగి లతా వెంకటరెడ్డి, సృజన, నాగలక్ష్మి, మహిళా కాంగ్రెస్ నేతలు లక్ష్మి, గోవింద్ ధనలక్ష్మి, సంధ్య, చైతన్య, పావని, విజయ, సునీత, శోభ, ప్రవీణ, యాకమ్మ, జి లక్ష్మి, జయశ్రీ, మాధవి, ధనుశ్రీ, కిరణ్మయి, సంధ్య, రాణి, అనిత పాల్గొన్నారు.